'నవతెలంగాణ'లో ప్రతి అక్షరం ప్రజల కోసం



నవతెలంగాణ-చెన్నారావుపేట

'నవతెలంగాణ' దినపత్రికలో వచ్చే ప్రతి అక్షరం ప్రజలకు అవసరమయ్యే విధంగా ప్రజా సమస్యలను ప్రభుత్వానికి అధికారులకు తెలియజేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని స్థానిక ఎస్సై పి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో 'నవతెలంగాణ 2024 క్యాలెండర్' ను ఎస్సై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజలకు మధ్య వారధిగా ఉండి సమస్యలను అధికారుల దష్టికి తీసుకు వెళ్లే విధంగా నవతెలంగాణ దినపత్రిక పనిచేస్తుందని కొనియాడారు. నేటి సమాజంలో మీడియాపాత్ర కీలకమని సమాజ అభివద్ధిచేసే విధంగా పత్రికలు పనిచేయాలని అమీనాబాద్ సర్పంచ్ సిద్దన రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగగిరి సర్పంచ్ మాదారపు భాస్కర్, మండల యూత్ కాంగ్రెస్‌అధ్యక్షుడు బండిహరీష్, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 20, 21న స్పెషల్ క్యాంపెయిన్ డే



నవతెలంగాణ-వరంగల్

ఓటర్ జాబితాలో ఏమైన సవరణలు చేసుకోవడానికి, జనవరి 20, 21న శని, ఆది వారాల్లో స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహిస్తున్నా మని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. బూత్‌లలో అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రంలో ముసాయిదా ఓటరు జాబితా సంబంధిత ఫారాలతో ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉంటారని, ఒకటి జనవరి 2024 నాటికి 18 ఏళ్లు నిండినవారు, ఓటర్‌గా నమోదు కాని వారు, ఓటర్ జాబితాలో పేరు, చిరునామా తదితర సవరణల గురించి శాసనసభ నియోజకవర్గంలోని ఒక పోలింగ్ కేంద్రం నుండి మరొక పోలింగ్ కేంద్రానికి, ఇతర శాసనసభ నియోజక వర్గంలోకి మార్పిడి గురించి, క్లైములు, అభ్యంతరాల దరఖాస్తులు స్వీకరిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

శాయంపేటలో సాధనసురుల విన్యాసాలు



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని రైతు బజారులో బుధవారం సాధనసురుల విన్యాసాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన చింతకింది శంకర్, సమ్మయ్య, శోభన్ బాబు, మధు, వెంకన్న, గంజి సతీష్, అశోక్, వెంకన్నలు మంత్రాలు లేవని మూఢనమ్మకాలను నమ్మవద్దని కళాత్మక ప్రయోగాల ద్వారా ప్రజలకు వివరించారు. మనిషి నెత్తిపై కట్టెల పొయ్యి పెట్టి అప్పడాలు కాల్చడం, నీటిలో వేసిన పసుపును ముద్దలుగా తీయడం, తాళ్లతో బంధించడం తదితర విన్యాసాలతో ప్రజలను ఆకట్టుకున్నారు. ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, సర్పంచ్ కందగట్ల రవి, పద్మశాలి కులపెద్దలు భాసాని లక్ష్మీనారాయణ, సదాశివుడు, వలపదాసు వెంకటరమణ, మామిడి చంద్రమౌళి కుల సభ్యుల నుండి సేకరించిన ఆర్థిక సహాయాన్ని సాధనాసురులకు అందజేశారు. ప్రతి ఐదు ఏళ్లకు ఒకసారి గ్రామాల్లో ప్రదర్శన చేస్తుంటామని, తమతరంతోనే ఈ కళ అంతరించిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రమాద బీమాను సత్వరమే అందించాలి



నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా మత్స్యకారులకు అందించాల్సిన ప్రమాదబీమాను ప్రభుత్వం సత్వరమే అందించి ముదిరాజులు నమ్ముకున్న ప్రభుత్వమని రుజువు చేసుకోవాలని మోపా రాష్ట్రప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని బోలోనిపల్లి గ్రామానికి చెందిన బోళ్ల సారంగపాణి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా ఈ విషయాన్ని తెలుసుకున్న పులి దేవేందర్ బుధవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మత్స్యకారులకు వెంటనే ప్రమాద బీమాను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల రమేష్, వరంగల్ జిల్లాప్రధాన కార్యదర్శి పెండ్యాల కష్ణ, నర్సంపేట నియోజకవర్గం రాజు, చేరాలు, ప్రవీణ్, నల్లబెల్లి మోప అధ్యక్షుడు రావుల కోటి, ప్రధాన కార్యదర్శి మేకల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

ఇటీవల కంబాలపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందిన సంఘటనలో మండలం లోని దౌలత్‌నగర్ గ్రామం బాజు తండాకు చెందిన మాలోత్ శాంతి,మాలోత్ సంతోష్‌లను బుధవారం జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ వరంగల్‌లోని గార్డియన్ హాస్పిటల్‌లో కలిసి పరామర్శించి వారికి ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ తండా సర్పంచ్ రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ



నవతెలంగాణ-ఖానాపురం

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై మాధవ్ గౌడ్ అందించిన వివరాల ప్రకారం.. కుసుమ రాగమ్మ భర్త యాదయ్య గత శనివారం ఇంటికి తాళం వేసుకొని కుమారునితో కలిసి వేములవాడకి వెళ్లారు. మంగళవారం ఇంటితిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం, ఇంట్లో భద్రపరచిన ట్రంకుపెట్టెను పగలగొట్టి ఉండడం గమనించి స్థానిక పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా ట్రంకు పెట్టను దాచుకున్న 9 గ్రాముల బంగారం, 20తులాల వెండి దొంగతనానికి గురైనట్లు గుర్తించారని తెలిపారు. రాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

19న హుండీ లెక్కింపు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలోని శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయంలో ఈ నెల 13 నుండి 16 వరకు జరిగిన జాతర హుండీ లెక్కింపు ఈనెల 19 ఉదయం 10.30 గంటలకు ప్రారంభించి నిర్వహించడం జరుగుతుందని ఈవో రత్నాకర్ రెడ్డి తెలిపారు.

మెడికల్ చీఫ్ సూపరింటెండెంట్‌ని కలిసిన రైల్వే జేఏసీ



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేటలో నూతనంగా నిర్మిస్తున్న రైల్వే సబ్ డివిజనల్ ఆస్పత్రి సందర్శన కొరకు బుధవారం కాజీపేటకు విచ్చేసిన సికింద్రాబాద్ డివిజనల్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ అనురాధరెడ్డిని తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాజీపేటలో ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధంగా ఉందని, డాక్టర్లను సిబ్బందిని పెంచాలని, కంటి ఆపరేషన్ల కొరకు ప్రైవేట్ ఆస్పత్రికి రిఫరల్ చేయాలని, ఆస్పత్రి ఆపరేషన్ థియేటర్ని ఆధునికరించలేని కోరడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కొండ్రా నర్సింగరావు, ట్రెజరర్ తిరుపతి, కో కన్వీనర్లు భాస్కర్, మహేష్, కట్టస్వామి, సాగర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-వరంగల్

గిరిజన గురుకుల విద్యాలయం నిర్వహిస్తున్న వరంగల్, కరీంనగర్ రీజియన్ సీఈఓ కళాశాలల్లో 2024-25 విద్య సంవత్సరంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు అన్ లైన్ లో దరఖా స్తూలు చేసుకోవాలని ఆర్‌సీఓ వెంకన్న, వరంగల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

బాలికలకు పెద్దమ్మ గడ్డ, బాలురకు యాకూబ్‌పురలో అవకాశం ఉన్నదని, ఎంపీసీ,బీ పీసీ లలో ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు ఫిబ్రవరి 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 18 నిర్వహిస్తారని తెలిపారు.

పన్నుల సేకరణలో లక్ష్యాలను సాధించాలి : కమిషనర్

- భద్రకాళి బండ్ నిర్వాహకులు సూచిర్ ఇండియాపై కమిషనర్ తీవ్ర అసహనం



నవతెలంగాణ-వరంగల్

పన్నుల సేకరణలో రోజువారీ లక్ష్యాన్ని సాధించా లని రెవెన్యూ సిబ్బందిని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. బుధవారం ఆయన రెవిన్యూ కాలనీ, రామాలయం వీధిలో చేస్తున్న పన్నుల సేకరణను క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతీ బిల్‌కలెక్టర్ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించి నివేదించాలన్నారు. లక్ష్య సాధనలో వెనుకంజలోఉన్న రెవెన్యూ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆస్తి పన్నుతో పాటు నీటి పన్ను పైశ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా బడాబకాయిదారు ల పై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి నుండి పన్నులు వసూలు చేయాలని తెలిపారు.బిల్ కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పన్ను సేకరించేలా ప్రతి రోజు రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్వో సుదర్శన్, ఆర్ఐ రజనీ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ ఆఫీసర్లు ఇన్స్పెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఆస్తి పన్ను, నీటి పన్ను సేకరణ పురోగతిని సమీక్షించి వారం రోజుల్లో ప్రగతి కనబడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

భద్రకాళి బండ్ పనుల్లో వేగం పెంచండి ....



భద్రకాళి బండ్‌పై కొనసాగుతున్న పనుల్లో వేగం పెంచాలని కుడా వైస్‌చైర్మన్, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రకాళి బండ్‌పై కొనసాగుతున్న పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులు కొనసాగుతున్న తీరును పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించి అసహనం వ్యక్తం చేశారు. బండ్ ప్రారంభం లో కొనసాగుతున్న బ్యూటిఫికేషన్ పనులు, నిర్వహణ పనులు సూచించిన విధంగా సాగడం లేదని అస హనం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా కమిషనర్ భద్రకాళి బండ్ నిర్వహణను పరిశీలించి నిర్వహణ ఏజెన్సీ సుచిర్‌ఇండియా సంస్థ పనితీరు ఆశిం చిన స్థాయిలో లేదని లైటింగ్,శానిటేషన్,పచ్చదనం పెంపు అనుకున్నవిధంగా జరగడం లేదని ఆ సంస్థపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భం గా కమీషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుడా సీపీఓ అజిత్ రెడ్డి, హెచ్ ఓ వేణుగోపాల్, ఈఈ భీమ్‌రావు, డీఈ రఘులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ధ్వంసం హేయం : దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని ఇది యావత్ తెలంగాణ ప్రజలపై దాడిగా భావిస్తున్నామని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బుధవారం జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం నుండి పార్టీ నాయకులు ఏకశిలా పార్కులోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్లజెండాలతో నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళ్లి, ఏకశిలా పార్కులోని జయశంకర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణలో తొలి దశ మలిదశ ఉద్యమ కారులను ఏకం చేసి తెలంగాణ సాధనలో స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా మేధావులను,విద్యార్థులను, విద్యావం తులను, అందరిని కూడా ఏకతాటిపైకి తీసుకు వచ్చి యావత్ తెలంగాణ ప్రజలకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని జనాన్ని ఏకం చేసి సభలను, సమావేశాలతో అందర్నీ చైతన్యపరిచారన్నారు.

తెలంగాణ సాధన లో ప్రధాన భూమిక పోషించిన అమరవీరుడు తెలంగాణ జాతిపితగా ఉన్నటువంటి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని కొంతమంది దుండగులు హైదరాబాదులోని ఆల్విన్‌కాలనీలో ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు.తెలంగాణ వ్యతిరేకులు ధ్వంసం చేస్తుంటే ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు.స్వయంగా పోలీస్ అధికారులు అక్కడ ఉన్నా కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, విగ్రహం ధ్వంసం చేస్తుంటే కనీసం వారిని ఆపలేకపోయారన్నారు. ఈ దుశ్చర్యను పరిగణలోకి తీసుకొని, పెద్దఎత్తున తెలంగాణవాదులు, ఉద్యమకారులు, బిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలుపుతున్నామన్నారు. హనుమకొండ ఏకశిలా పార్కులోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం దగ్గర జేబులకు నల్ల బ్యాడ్జీలు ధరించి నల్ల జెండాలతో నిరసన చేపట్టారు. ప్రభుత్వమే చొరవ తీసుకొని దుండగులను వెంటనే అరెస్టుచేయాలన్నారు. అదే స్థలంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని పునర్ ప్రతిష్టాపన చేయాలని లేని పక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం అంటే యావత్ తెలంగాణ వాదులపైన, తెలంగాణ ప్రజానీకం పైన దాడిగానే పరిగణిస్తున్నామని అన్నారు. మహనీయుల విగ్రహాలకు ఈ ప్రభుత్వంలో భద్రత లేదంటే, సామాన్య ప్రజానికి ఎటువంటి భద్రత ఉంటుందో ప్రజలంతా ఆలోచించాలన్నారు.

ఈ విధంగా జరగడంతో తెలంగాణ ప్రజలంతా కూడా ఆందోళన చెందుతున్నా రన్నారు. ఏది ఏమైనప్పటికీ వెంటనే దోషులను శిక్షించి,వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్లు సుందర్ రాజుయాదవ్, మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఉద్యమకారులు, సీని యర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా వార్తలను అందిస్తున్న 'నవతెలంగాణ'

- ఏనుమాముల సీఐ మహేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర ముఖ్యమైనదని, వాస్తవాలను ప్రజల ముందు ఉంచడంలో 'నవతెలంగాణ' బాధ్యతగా వార్తలను అందిస్తుందని ఏనుమాముల సీఐ మహేందర్ అన్నారు. 'నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్ -2024' ను బుధవారం ఏనుమాముల సీఐ మహేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను అధికారుల దష్టికి తీసుకురావడంలో 'నవ తెలంగాణ' ముందు వరుసలో ఉంటుందన్నారు. పత్రికా ఆధ్వర్యంలో క్యాలెండర్ ముద్రించడం మంచి సంప్రదాయం అన్నారు. నిష్పక్షపాతంగా వార్తలను ప్రజలకు అందిస్తున్న నవతెలంగాణ అన్ని వర్గాల అభ్యున్నతికి కషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల ఎస్సై రాజు, మన అగ్రిటెక్ ఎండి పాషికంటి రమేష్, నవతెలంగాణ వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి బొక్క దయాసాగర్, నవతెలంగాణ విలేకరులు బావండ్లపల్లి కిరణ్ కుమార్, ఈర్ల సురేందర్, వెల్డి రాజేందర్, స్థానిక నాయకులు అడుప మహేష్, జన్ను అరుణాకర్, ఈర్ల రాజేందర్, పిట్ట నగేష్, కొత్తపల్లి యాదగిరి, ఆర్మూర్ కుమార్, కూరతోట సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రమ ప్రతిరూప ప్రతిభయే సంక్రాంతి క్రీడలు : ఐద్వా



నవతెలంగాణ-మట్టెవాడ

సంక్రాంతి క్రీడలు మహిళా లోకానికి, యువతకు మానసికోల్లసం అందించడంతో తమ ప్రతిభను చాటుకోవడానికి దోహదపతాయని ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సాంబమూర్తి అన్నారు. కిలా వరంగల్ మండలం బెస్తంచెరువు లక్ష్మీపురంలో ఐద్వా, డివైఎఫ్ఐ యువజన సంఘం, రెండుసంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున సంక్రాంతి ముగ్గుల పోటీలు, కోకో, తాడు ఆటలను బుధవారం నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల కార్యక్రమానికి ఎం.దీప అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలంగాణలో ఏడాది ఆరంభానికి ముందుగా వచ్చే పండగ అన్నారు. నేడు ప్రపంచీకరణ నేపథ్యంలో రైతు చట్టాలను రద్దు చేయడం వల్ల రైతుకు గిట్టుబాటు ధర లేక నవధాన్యాలు పేదవాళ్లకి అందుబాటులో లేకుండా పోయాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుకు గిట్టుబాటు ధర కల్పించి నట్లయితే రైతు అన్ని రకాల పంటలు పండించి భారతదేశాన్ని సస్యశ్యామలం చేస్తారని పేదరికం దారిద్యం తగ్గుతాయి అన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా మహిళలు పనులకు కాకుండా కొంత సమయాన్ని ఆటలకు కేటాయించడం వల్ల తమ ప్రతిభని చాటుతున్నారన్నారు.

ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, ఆ ప్రాంత బాధ్యులు మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చేటప్పుడు యువతకు నిరుద్యోగం రూపుమాపుతామంటూ ఓట్లు వేసుకున్నాక వారు చేసిన వాగ్దానాలు నెరవేర్చడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వాలు ఉద్యోగాలను కల్పించాలని అన్నారు.తరువాత బహుమతి ప్రధానం జరిగింది పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలో ఉదయశ్రీ ,వెంకటలక్ష్మి, కల్పన, అనిత, డివైఎఫ్ఐ నాయకులు, ఐద్వా నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక ధృఢత్వం

నవతెలంగాణ-కాజీపేట

క్రీడలతో శారీరక ధృఢత్వం పెరిగి మానసిక ఒత్తిడి తగ్గుతుందని కాజీపేట రైల్వే సబ్‌డివిజనల్ ఆసుపత్రి సీనియర్ డిఎంఓ డాక్టర్ నరేందర్ హిర్వాని అన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ కాజీపేట ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డివిజనల్ స్థాయి క్రికెట్ క్రీడలలో భాగంగా బుధవారం ట్రాక్షన్, ఆపరేటింగ్ టీమ్ల మధ్య జరిగిన క్రీడను ముఖ్య అతిథిగా కాజీపేట రైల్వేసబ్ డివిజనల్ ఆసుపత్రి సీనియర్ డిఎంఓ నరేం దర్ హిర్వాని హాజరై టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం ఆర్పిఎఫ్, ఎలక్ట్రికల్ లోకో షెడ్ జట్ల మధ్య జరిగిన క్రీడలను వరంగల్ సీఐ నరేష్, కాజీపేట ఆర్పిఎఫ్ ఎస్ఐ సంజీవరావులు ప్రారంభించారు, ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రతి సంవ త్సరం నిర్వహించే క్రీడా పోటీలు ఉద్యోగులకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తా యని, క్రీడలతో శారీరక దఢత్వంతో పాటు మానసిక ఒత్తిడి తగ్గుతుంది అన్నారు, ఈ కార్యక్రమంలో జనరల్ ఇన్స్టిట్యూట్ సెక్రెటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రెటరీ రాజయ్య, ట్రెజరర్ రాజేశ్వరరావు, సభ్యు లు ధరావత్ రఘు, ప్రశాంత్, ప్రవీణ్, మహేష్, సునీల్, రవి కుమార్, రైల్వే జాక్ చైర్మన్ కొండ్ర నర్సింగారావు తదితరు లు పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను గడువులో పూర్తి చేయాలి

- విధులపట్ల అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు : డీఆర్‌డీఓ మట్టపల్లి సంపత్‌రావు



నవతెలంగాణ-వరంగల్

పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయకుండా విధులపట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని డిఆర్డిఏ జిల్లా అభివద్ధి అధికారి మట్టపల్లి సంపత్ రావు అన్నారు బుధవారం డిఆర్డిఏ కార్యాలయంలో సెర్ప్ అన్నివిభాగాలపై ఏపీఎం, సీసీలకు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ మట్టపల్లి సంపత్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళాఆర్థిక సామాజిక అభివద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలన్నీ గ్రామైక్య సంఘాల సమన్వయ సహకారంతో అర్హత గల పేదలకు చేరవేయుటకు సీసీలు, ఏపీఎంలు కృషి చేయాలని సూచించారు.

క్షేత్రస్థాయిలో పనిచేసే వివోఏలు సీసీలు విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డిఓ గొట్టే శ్రీనివాస్ డీపీఎంలు మునగాల దయాకర్ భవాని అనిత ఏపీఎంలు వీర్ల వేణు సురేష్ శ్రీనివాస్ సుధాకర్ అశోక్ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు గుండేటి కుమారస్వామి గోలి కొమురయ్య చంద శ్రీలత సంపత్ రాజయ్య కష్ణమూర్తి రమేష్, స్వామి, ఏపీఎంలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటర్ నమోదు చేసుకోవాలి

పరకాల : త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన యువతి, యువకులు పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షులు మచ్చ సుమన్ బుధవారం తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2020 నవంబరు 1 వరకు గ్రాడ్యుయేషన్ పూర్తయిన యువతి, యువకులు మాత్రమే పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియను ఆన్‌లైన్ ద్వారా కానీ ఆఫ్ లైన్ ద్వారా కానీ నమోదు చేసుకోవాలని అన్నారు.

మున్నూరుకాపు సంఘం డైరీని ఆవిష్కరించిన మంత్రి సురేఖ

నవతెలంగాణ-హన్మకొండ



వరంగల్ ఉమ్మడిజిల్లా మున్నూరు కాపు సంఘం 2024 డైరీ, క్యాలెండర్‌ను బుధవారం అటవీ పర్యావరణం, దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ, మాజీఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ జిల్లాలో మున్నూరు కాపు సంఘానికి తన పూర్తిసహాయ సహకారాలు ఉంటాయని వారి అభివృద్ధికి కృషి చేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య, పశ్చిమ కో-ఆర్డినేటర్ కనుకుంట్లరవికుమార్, 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట పవన్, కార్యదర్శి పేరుకారి శ్రీధర్, పూజారి సత్యనారాయణ, మాదాసు మొగులయ్య, ముప్ప వేణు, కర్రసుదర్శన్, శ్రీధర్ ,నీలారపు శ్రీనివాస్ ఒడిదల రాము తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న చల్లా జ్యోతి

నవతెలంగాణ-దామెర



దామెర మండలం ఊరు గొండ గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి బుధవారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ జాకీర్ఆలీ, జెడ్పీటీసీ కల్పనా కృష్ణమూర్తి, సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ విద్యాసాగర్, మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు సునీల్ రెడ్డి, కేశవరెడ్డి, పురాణం ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వీఐపీ క్యూ లైన్స్ ఏర్పాటుకు దాతల చేయూత

నవతెలంగాణ-ఆత్మకూర్



మినీ మేడారంగా ప్రసిద్ధి గాంచిన మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తులు వీఐపీ దర్శనం చేసుకునేందుకు వీలుగా క్యూలైన్‌లో ఏర్పాటుకు సహకరించేందుకు దాతలు ముందుకు వచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపుమేరకు గీసుగొండ మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నేతలు అల్లం బాల కిషోర్‌రెడ్డి, మర్రిరెడ్డిలు బుధవారం వన దేవతలు సమ్మక సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం జాతరలో వీఐపీ క్యూలైన్స్ స్టీల్‌రైలింగ్ ఏర్పాటుకు అయ్యే ఖర్చును అంచనావేశారు. ఈ సందర్భంగా బాలకిషోర్ రెడ్డి మాట్లాడుతూ జాతరలో వీఐపీ దర్శనానికి క్యూలైన్ తనసొంత ఖర్చులతో స్టీల్ రైలింగ్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఈఈ శంకరయ్య, డిఇ లింగారెడ్డి, ఈవో శేషగిరి, కాంగ్రెస్ నాయకులు చౌళ్ళపల్లి సర్పంచ్ కంచ రవికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, గీసుకొండ కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు ఆకుల రుద్ర ప్రసాద్, మర్రి క్రాంతి, కందికొండ రాజు, మాజీ సర్పంచ్ కనకయ్య, మాదాసి రాంబాబు, మర్రి చేరాలు, బంధాలు రాజ్ కుమార్, రమేష్, మహేందర్, కమలాకర్, యూత్ నాయకులు పవన్ సునీల్, శివలు పాల్గొన్నారు.

ఎన్‌వైకే ఆధ్వర్యంలో ర్యాలీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా మండలములోని కేశవాపూర్‌లో ఎన్‌వైకే ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ యువజన సంఘం యూత్ ఫర్ పీస్ డే నిర్వహించి ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూత్ వాలంటీర్ ఈర అజయ్, యువజన అధ్యక్షులు యూత్ ఈర చిన్న ఇనుగాల యుగంధర్, కిరణ్, ఈర చరణ్, మరాఠీ నితిన్ ,గడ్డం కార్తీక్, బొల్లారపు సిద్ధు, అంబాల మానస, ఆరెపల్లి బన్నీ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ సిబ్బందికి ఉచితకంటి పరీక్షలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మాక్సీవిజన్ ఐ హాస్పిటల్స్ లో ఈనెల 16 నుంచి 31 వరకు ఆర్మీ సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మాక్సీవిజన్ ఐ హాస్పిటల్స్ గ్రూప్ సీఈఓ సుధీర్ వీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ దేశాన్ని సురక్షితంగా ఉంచే మన సైనిక సిబ్బందికి తమ మద్దతును అందించడం భారతదేశ పౌరులందరిబాధ్యత అన్నారు. ఉచిత కంటి పరీక్షల ద్వారా మాక్సీ విజన్ వారి మనోధైర్యాన్ని పెంచాలని కోరుకుంటుందన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఆర్మీ జవాన్లకు నివాళులర్పించేందుకు ప్రతిసంవత్సరం ఆర్మీ సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ ఐహాస్పిటల్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ కెపిరెడ్డి మాట్లాడుతూ భారత సైన్యం త్యాగాలను గుర్తించి, మాక్సీ విజన్ కాంప్లిమెంటరీ నేత్ర పరీక్షలను అందించడం గర్వంగా ఉందన్నారు. శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్, మేనేజింగ్ పార్టనర్‌డాక్టర్ సి.శరత్ బాబు మాట్లాడుతూ సమాజంలోని ఇతర అంశాలవలె ఆరోగ్య కార్యక్రమాల్లో వైవిధ్యం చాలా కీలకమైనదన్నారు. మాక్సివిజన్ వ్యూహాత్మక నిర్ణయం ఇండియన్ ఆర్మీడే రోజున ఉచిత కంటి పరీక్షలు అందించడం మా సైనికుల ఆరోగ్యం, సంసిద్ధతకు మా నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఆర్మీ జవాన్లతో పాటు రిటైర్డ్ ఆర్మీ సిబ్బంది, కుటుంబ సభ్యులు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు తమ గుర్తింపు కార్డులను చూపించి ఈ సేవలను పొందాలన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనంకొండ జిల్లా జేఏసీ కన్వీనర్ న్యూ లయోలా హై స్కూల్ కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా సిద్ధం చేసిన క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అలాగే తాడిచెట్టు సూర్యకళ జ్ఞాపకార్థం క్యాలెండర్ హనంకొండ జిల్లా జేఏసీ తెలంగాణ జిల్లాల పూలే యువజనసంఘం వారి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జూకంటి రవీందర్, నల్గొండ అమరేందర్ కొండి కృష్ణగౌడ్ మామిడి రాకేష్ డీకొండ రంజిత్ నారాయణగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి శ్రీరాముని అక్షింతలు వితరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమాన్ దేవాలయంలో అర్చకులు వామన్ శర్మ అక్షింతల కలశానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతలను, కరపత్రాలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు వడ్డేపల్లి కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేటర్ డాక్టర్ దాస్యం అభినవ్ భాస్కర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముడుపు యాదిరెడ్డి, శ్రీరాం ఉదయ్, నందాల చందర్ బాబు, నేలకొండ భాస్కర్ రావు, అర్చకులు ప్రవీణ్, మహిళలు, యువత పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో కేయూ ఫస్ట్ గేట్ ముందు బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో బిల్ల అమరప్రసాద్ రెడ్డి (45) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. దామెరకు చెందిన అమరప్రసాద్ రెడ్డి తన ద్విచక్ర వాహనంపై పెగడపల్లి డబ్బాల వైపు నుండి కేయూ ఫస్ట్ గేట్ వద్దకు వచ్చి యూ టర్న్ తీసుకుంటున్నాడు. అదే సమయంలో కేయూ క్రాస్ రోడ్డు నుండి పెగడపల్లి డబ్బాలు వైపు బైకుపై వెళ్తున్న భూక్యా జయంత్ అనే వ్యక్తి అమరప్రసాద్ రెడ్డిని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

యువకులు క్రీడల్లో రాణించాలని ఆత్మకూర్ పీఏసీఎస్ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎరుకొండ రవీందర్‌గౌడ్ తల్లిదండ్రులు ఎరుకొండ వెంకటమ్మ-రాములు, సోదరుడు ఎరుకొండ సాంబయ్యల జ్ఞాపకార్థం గ్రామస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి జట్టుకు రూ.2వేలు, ద్వితీయ రూ.1000లు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, కిసాన్‌సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు ఎండి ఖాజా, ప్రచార కార్యదర్శి కాడబోయిన రమేష్,జిల్లా ఓబిసి కో ఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, ప్రధాన కార్యదర్శి అలవాల రవి,యువత తదితరులు పాల్గొన్నారు.

చలివాగు ప్రాజెక్టు మరమ్మతులు పూర్తయ్యేదెన్నడు ?





- పనులకు రూ.10.21 కోట్లు నిధులు మంజూరు
- 6 నెలలైనా అడుగు ముందుకు పడని పనులు
- క్రాఫ్‌హాలిడే ప్రకటించి ఎదురుచూస్తున్న రైతులు

నవతెలంగాణ-శాయంపేట

రబీ, ఖరీఫ్ సీజన్లలో రెండు పంటలకు సాగునీరు అందించే మధ్య తరహా చలివాగు ప్రాజెక్టు రైతులకు వరప్రదాయనిగా నిలుస్తోంది. 60 వసంతాలు పూర్తి చేసుకున్న చలివాగు ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యం మూలంగా మరమ్మతులకు నోచుకోలేదు. ఫలితంగా చివరి ఆయకట్టుకు సాగునీరు అందకపోవడంతో రైతులు పంటలకు దూరం అవుతున్నారు. 1964లో నిర్మాణమైన ప్రాజెక్టు అప్పటినుండి ఇప్పటి వరకు ప్రతీ సీజనకు ఆయకట్టు రైతులు రెండు పంటలు పండిస్తూ వ్యవసాయ రంగంలో ముందుకు పోతున్నారు. ప్రాజెక్టుకు ప్రధాన కాలువతో పాటు కుడి, ఎడమ కాలువల పై రైతులు ఆధారపడి వ్యవసాయం చేసున్నారు. ప్రధాన కాలువ ఆయకట్టు 124 ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం ఉండగా, కుడి కాలువ ఆయకట్టు 285 ఎకరాలు, ఎడమ కాలువ ఆయకట్టు 737 ఎకరాలు మొత్తం 3,060 ఎకరాలకు అధికారికంగా సాగునీరు అందుతుండగా, అనధికారికంగా 2వేల ఎకరాల వరకు సాగునీరు అందిస్తుంది.

ఈ క్రమంలో ప్రాజెక్టు గత పదేళ్లుగా మరమ్మతులకు నోచుకోక ప్రాజెక్టు కట్టపై పిచ్చి మొక్కలు, తుమ్మలు మొలిచి కట్టపై నడవలేని స్థితికి చేరుకుంది. ప్రధాన కాలువతో పాటు కుడి,ఎడమ కాలువలో పిచ్చి మొక్కలు మొలసి చివరి ఆయకట్టుకు సాగునీరు అందక గత ఖరీఫ్ పంటలకు దూరమయ్యామని రైతులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చలివాగు ప్రాజెక్టు మరమ్మతులకు రూ. 10.20 కోట్లు మ రమ్మతుల కోసం మంజూరు అయ్యాయి.

ఈ నిధులతో పనులు ప్రా రంభించాలని గత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గత ఏడాది జులై 9న శంకుస్థాపన చేశారు. శిలాఫలకం వేసి 6 నెలలు గడుస్తున్న అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండంతో పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ప్రాజెక్టు మరమ్మతుల నేపథ్యంలో ముందుగా పెద్ద కోడేపాక గుడికుంట చెరువులో నీళ్ళునింపమని రైతులు కోరినా పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రాజెక్టు ఎండిడిఎల్ మినిమం, డ్రా లెవల్ 7 మీటర్లు కాగా 0.56 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంఉంది. ప్రాజెక్టులో 23 నుంచి 25 మీటర్ల వరకు నీరు చేరుకుంటే తప్ప మత్తడి పడే అవకాశం ఉంటుంది.

ప్రాజెక్టులోకి 7 మండలాల వరద నీరు .....

చలివాగు ప్రాజెక్టులో ప్రతి వర్షాకాలం శాయంపేట చుట్టు ప్రక్కల ఉన్న 7 మండలాలు ఆత్మకూర్, దుగ్గొండి, నల్లబెల్లి, గీసుకొండ, వరంగల్, దామెర, మల్లంపల్లి మండలాలకు సంబంధించిన వరద నీరు ప్రాజెక్టులో చేరి ప్రాజెక్టు నిండుకుండలా కనిపిస్తుంది. దీనికి తోడు దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా భీమ్ ఘన్పూర్ చెరువు నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న చలివాగు ప్రాజెక్టుకు 7 క్యూసెక్స్ నీటిని పంపింగ్ చేస్తున్నారు. ఇదే ప్రాజెక్టు నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధర్మసాగర్ లిఫ్టుకు అదే 7 క్యూసెక్స్ నీటిని నిరంతరం పంపింగ్ చేసి పంపుతున్నారు. ఈ నీటిని మిషన్ భగీరథ పథకం ద్వారా ఏర్పాటు చేసిన ఇంటింటికీ నల్లాలకు మాత్రమే మంచినీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. ఆ తర్వాత అవసరమనుకుంటే సాగునీటికి అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకొంటున్నారు.

క్రాఫ్ హాలిడే ప్రకటించిన రైతులు ....

చలివాగు ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాల్వ లైనింగ్, కట్ట , మత్తడి, తూముల మరమ్మత్తు, జంగిల్ కటింగ్, తదితర పనుల కోసం 10 కోట్ల 20 లక్షల నిధులు మంజూరు కాగా అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గత ఏడాది జూలై 9న పనులు చేపట్టడానికి శంకుస్థాపన చేశారు. టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ, శిలాఫలకం వేసి ఆరు నెలలు గడుస్తున్న పనులు మాత్రం ప్రారంభం కాలేదు. గత ఏడాది నవంబర్ నెలలో చలివాగు ప్రాజెక్టు శిఖంలో ఆయకట్టు రైతులు అందరూ నీటిపారుదల శాఖ అధికారుల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసుకొని పనుల మరమ్మతు కోసం క్రాఫ్ హాలిడే ప్రకటించుకున్నారు. ఇప్పటివరకు సంబంధిత కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టలేదు.

రెండుసార్లు ప్రధాన కాల్వకు గండి ....

చలివాగు ప్రాజెక్ట్ ప్రధాన కాలువ కొప్పుల బ్రిడ్జి పక్కన గత ఏడాది అక్టోబర్ 30న కాలువకు గండిపడగా అధికారులు తాత్కాలికంగా మట్టితో పూడ్చివేశారు. మరల కాలువ గుండా సాగునీరు సరఫరా చేయడంతో నవంబర్ 2న గండి పడింది. అధికారులు తాత్కాలికంగా మరమ్మత్తు పనులు చేసి చేతులు దులుపుకున్నారు. ఇప్పటివరకు కూడా శాశ్వత మరమ్మతు పనులు చేపట్టలేదు. దీంతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు.

పనులను వెంటనే చేపట్టాలి : అబ్బు ప్రకాశ్ రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు



చలివాగు ప్రాజెక్టు నిర్మించి 60 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు మరమ్మతు పనులు చేపట్టలేదు. గత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాయంలో 10 కోట్ల 20 లక్షల నిధులు మంజూరు కాగా శిలాఫలకం వేసి చేతులు దులుపుకున్నారు. ప్రాజెక్టు కుడి,ఎడమ కాలువల లై నింగ్, మత్తడి, తూము, కట్ట మరమ్మత్తు పనులు ఇప్పటివరకు చేపట్టలేదు. గత ఏడాది అక్టోబర్‌లో ప్రధాన కాలువకు గండిపడి చివరి ఆయకట్టుకు సాగునీరు అందలేదు. రైతులందరూ చలివాగు ప్రాజెక్టు మరమ్మత్తు పనుల కోసం రబీ సీజన్‌కు క్రాప్ హాలిడే ప్రకటించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు పూర్తిచేసి ఆయకట్టు రైతులను ఆదుకోవాలి.





అతి త్వరలో పనులను చేపడతాం : గిరిధర్ ఐబి, డిఈ

చలివాగు ప్రాజెక్టు మరమ్మత్తులకు రూ. 10.20కోట్లు మంజూరయ్యాయి. టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అయింది. సంక్రాంతి తరువాత కాంట్రాక్టర్ పనులు మొదలు పెడతారు. పనుల కోసమే ఆయకట్టు రైతులతో మాట్లాడి క్రాఫ్ హాలిడే ప్రకటించాం. ఈ వేసవి కల్లా పనులను పూర్తిచేస్తాం.

కేయూ ఉద్యోగి కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఇచ్చిన హామీని నెరవేర్చకుండా బాధిత కుటుంబ సభ్యులకు భరోసానివ్వకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్న కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావు వెంటనే న్యాయం చేయాలని యూనివర్సిటీ ఉద్యోగి మాధు కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం కేయూ వీసీ ముఖద్వారం వద్ద మధు చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లును ఆమోదించకుండా నిర్లక్ష్యం చేసిన క్రమంలో మనోవేదనకు గురై ఆకస్మాత్తుగా మరణించిన తన భర్త మృతికి యూనివర్సిటీ అధికారులు అని మృతదేహంతో మొరపెట్టుకుని 11 రోజులు గడిచినా ఇప్పటివరకు తమకు న్యాయం జరగలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం స్పందించకుండా బాధ్యతలను విస్మరించి కక్ష సాధింపు ధోరణితో విసి, రిజిస్ట్రార్లు వ్యవహరిస్తున్నారని మధు కుటుంబ సభ్యులు, బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి మద్దతుగా కాకతీయ యూనివర్సిటీ అకుట్ సభ్యులు భరోసాగా నిలిచారు. ఇది ముమ్మాటికి నిర్లక్ష్య ధోరణి అని కుటుంబ యజమాని కోల్పోయి శోకసముద్రంలో ఉంటే కనీసం ఓదార్చకుండావారికి రావలసిన బకాయిలను విడుదల చేయకుండా దాటవేస్తున్నారని వారి వైఖరిని ఖండిస్తున్నట్లు ఈ సందర్భంగా అకుట్ సభ్యులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అబ్దుల్ శుక్రు, కాకతీయ యూనివర్సిటీ అకుట్ జనరల్ సెక్రెటరీ ప్రొఫెసర్ ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

లోక్యాతండాలో జోరుగా అక్రమ మొరందందా

- తీరు మార్చుకోని అక్రమార్కులు - చోద్యం చూస్తున్న మైనింగ్ అధికారులు

నవతెలంగాణ-వేలేరు



మండలంలోని లోక్యతండ గ్రామ పరిసర ప్రాంతాల్లో జోరుగా అక్రమ మొరందందా సాగుతుంది. మండలంలో గత కొన్నేళ్లుగా లోక్యతండ శివారులో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా జేసీబీ వాహనాలతో, టిప్పర్లతో మొరం తవ్వి వివిధ ప్రాంతాలకు తరలిస్తూ లక్షల్లో అక్రమార్జనకు పాల్పడు తున్నారు. అక్రమ సంపాదనకు మరిగిన వ్యాపారులు తరచు మండలంలో ఎటువంటి మైనింగ్ అనుమతులు లేకుండా మొరంతవ్వకాలు చేపట్టి లక్షల్లో అక్రమంగా సంపాదిస్తున్నారు. మొరందందా అధికారుల దృష్టికి వచ్చినప్పుడు పలు సందర్భాలలో జేసీబీ, టిప్పర్లను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసి విచారణ జరిపిన పరిస్థితులు ఉన్నప్పటికీ కొన్నిరోజులు అక్రమ మొరంమట్టి తవ్వకాలను నిలిపివేసి మళ్లీ మొదలు పెడుతున్నారు. సంక్రాంతి సమయంలో మండలానికి సమీపంలో కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల విధుల్లో పోలీసులు నిమ గ్నమై ఉన్న క్రమంలో ఇదేఅదనుగా భావించిన అ క్రమార్కులు అక్రమ మొరంతవ్వకాలు, తరలింపుకు పాల్పడుతున్నారు. మైనింగ్‌అధికారులు ఇప్పటికైనా గట్టి చర్యలు తీసుకుని అక్రమ మట్టి వ్యాపారాలు చే స్తున్న వ్యక్తుల పై కఠినచర్యలు తీసుకొని నివారించాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

శాస్త్రీయ ఆలోచనలు, పరిశీలన శక్తికి సైన్స్ దోహదం

నవతెలంగాణ-కాజీపేట



విద్యార్థుల్లోని శాస్త్రీయ ఆలోచనలు పరిశీలన శక్తికి సైన్స్ దోహదపడుతుందని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన విద్యార్థులకు నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు, జాతీయ అవార్డు గ్రహీత ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్, బీసీ స్టడీ సర్కిల్ మాజీ డైరెక్టర్ ఎర్ర విజయ్ కుమార్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచనలు పరిశీలనా శక్తికి సైన్స్ దోహదమని గత 35 ఏళ్లుగా శాస్త్రీయ ప్రచారం చేస్తున్న జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి ఏడాది విద్యార్థులకు నిర్వహించే చెకుముకిసైన్స్ టాలెంట్ టెస్ట్‌పోస్టర్‌లను ఆవిష్కరించడం జరిగిందన్నారు, విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు, పరిశీలనాసక్తిని రేకెత్తించడానికి, సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి సైన్స్ టాలెంట్ టెస్ట్ లు దోహదపడతాయన్నారు. 8,9, 10 తరగతుల విద్యార్థులకు పాఠశాల స్థాయిలో జనవరి 22న, మండల స్థాయిలో జనవరి 27న, జిల్లాస్థాయిలో ఫిబ్రవరి 3నజరిగే పరీక్షల్లో జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనేలా విద్యాశాఖ అధికారులు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సభ్యులు పాము రాజేష్ కుమార్,అభిషేక్, సత్యనారాయణ, రమేష్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

గురులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుభాషిని దేవి బుధవారం తెలిపారు. ఈనెల 20 తేదీతో దరఖాస్తు గడువు ముగిస్తుందని దరఖాస్తు చేసుకొని నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని, ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. మెరిట్, రిజర్వేషన్లు ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయుటం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

వీరస్వామి సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేటకు చెందిన రిటైర్డ్ టీచర్ కోమటి వీరస్వామి సేవలు చిరస్మరణీయమని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి అన్నారు. వీరస్వామి అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబాన్ని బుధవారం ఆయన సందర్శించి వీరస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలతో స్నేహ పూర్వకంగా వుండే వారి సేవలు మరువలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇసాక్ అలీ, కుసుమ వెంకటేశ్వర్లు, బాసాని కోటేశ్వర్, సంతోష్, పల్లేరు వీరస్వామి, బూర బిక్షపతి, కొండ హనుమాన్ ప్రసాద్, కుమారస్వామి పాల్గొన్నారు.

కొత్తకొండలో భక్తుల సందడి

నవతెలంగాణ-భీమదేవరపల్లి



ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర పరిసరాలు బుధవారం భక్తులచే కిటకిటలాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వీరభద్రస్వామి పల్లెర కార్యక్ర మం జరిగింది. పెద్దసంఖ్యలో కార్యక్రమాన్ని వీక్షించారు. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కిషన్ రావు, ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్‌కుమార్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు, ముల్కనూర్ ఏకేవీఆర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ సేవలు, ఆర్టీసీ, వైద్య, విద్యుత్ శాఖల సిబ్బంది, పారిశుధ్య మంచినీటి నిర్వహణ సిబ్బంది సేవలందిస్తున్నారు.

మల్లిఖార్జునస్వామి ఆలయంలో మహా సంప్రోక్షణ

నవతెలంగాణ-ఐనవోలు



ప్రముఖ శైవక్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో బుధవారం జాతర బ్రహ్మో త్సవాల అనంతరం మహా సంప్రోక్షణ కార్యక్రమం జరిగింది. ఉదయం స్వామి వారికి గణపతి పూజ, పుణ్యాహవచనం, మహాన్యసపూర్వక శత రుద్రాభిషేకం, అన్నపుజ మంత్రపుష్పం తీర్థ ప్రసాదవితరణ జరిగింది. కూనురు శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం నుండి శ్రీ స్వామి వారికి అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, వేదాపారయణదారు గట్టు పురుషోత్తమశర్మ, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, శ్రీనివాస్, అర్చకులు నందనం మధు శర్మ, భానుప్రసాద్, నరేష్‌శర్మ, ఉత్సవ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుబంధు వెంటనే అమలు చేయాలి : సీపీఐ

నవతెలంగాణ-రఘునాథపల్లి



రాష్ట్రంలో రైతుబంధు పథకాన్ని వెంటనే అమలు చేయాలని సీపీఐ మండల కమిటీ సమావేశం డిమాండ్ చేసింది. బుధవారం మండల కేంద్రంలో గొర్రె సోమయ్య అధ్యక్షతన సీపీఐ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు అదిసాయన్న మాట్లాడుతూ రబీ సీజన్ మొదలై నెల రోజులు దాటి పోతుందని రైతు బంధు ఇంతవరకు రాలేదని, ఇప్పటికైనా వెంటనే రైతులకు రైతు బంధు వెంటనే వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు కావటి యాదగిరి, మండల కమిటీ సభ్యులు మడికంటి సోమయ్య, ముపిడి ఎల్లయ్య చాడ ఎల్లయ్య, పండుగ మల్లేశం, బాల్నె ఉదయ్, చిట్యాల ఉప్పలయ్య, జెనిగల అంజయ్య, ఉడుముల జయమ్మ, కంబల వెంకన్న, తుడి శ్రీను, తుడి రెనుబాబు, కోమటిరెడ్డి నర్సిరెడ్డి, సింగరం నర్సింగరావు, బిరు నగేష్, బస్కార్ శేషిరేఖ, కవిత, ఉడుత మల్లేశం, శగ రాములు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని విమర్శిస్తే ఊరుకోం : బీసీ సంఘం

నవతెలంగాణ-కొడకండ్ల



మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే బీసీల దెబ్బ రుచి చూపిస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొమ్మగాని విక్రమ్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వంతో పోరాటం చేయాలి తప్ప ప్రజా నాయకునిగా నిత్యం ప్రజల్లో ఉండి పనిచేస్తున్న పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు, విమర్శలు చేస్తూ బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలనే దురుద్దేశంతో కొందరు పనిగట్టుకుని మంత్రి పొన్నంపై వ్యక్తిగతంగా విమర్శిస్తున్నారని, వారు వెంటనే మంత్రికి క్షమాపణ చెప్పాలని విక్రమ్ గౌడ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

భూ పోరాటాలు చేసిన నాయకులపై... కేసులు ఎత్తి వేయాలి

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా

నవతెలంగాణ-జనగామ



జగిత్యాల జిల్లాలో భూ పోరాట నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి తక్షణమే జైలు నుండి విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు డిమాండ్ చేశారు. గుడిసె వాసుల పోరాటానికి మద్దతుగా నిలిచిన నాయకుల అరెస్టుకు నిరసనగా బుధవారం స్థానిక నెహ్రూ పార్కు వద్ద ప్రజా సంఘాలైన సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగారపు రమేష్ అధ్యక్షత వహించగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పేదలందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని అని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలో పోరాట నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని జైలుకు పంపిన నాయకులను తక్షణమే విడుదల చేయాలన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని సర్వేనెంబర్ 437లో సుమారు 387 ఎకరాలలో ఇండ్లు లేని పేదలను సమీకరించి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న సుమారు 4వేల మంది పేదల గుడిసెలను అర్ధరాత్రి రెవెన్యూ, పోలీసు అధికారులు దౌర్జన్యంగా జెసిబిలతో గుడిసెలను తొలగించి నిప్పు పెట్టడం దారుణం అన్నారు. ఇటువంటి దుందుడుకు చర్య సరైందికాదని అడ్డుకున్న 30 మంది భూ పోరాట నాయకులు, పేదలపై అక్రమ కేసులు బనాయించి 9 మందిని జైలుకు పంపిన నేతలను తక్షమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తారని భావించిన పేదల పై నెల రోజులలో ప్రభుత్వం పేదల పై దౌర్జన్యంగా దాడులు చేయడం సిగ్గుమాలిన చర్యని విమర్శించారు.

ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో అనేక జిల్లాల్లో ప్రభుత్వ భూములను ఆక్రమించిన రియల్ ఎస్టేట్ గద్దలజోలికి పోకుండా పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదల పై దాడులు దౌర్జన్యాలు మానుకోవాలని హితవు పలికారు. లేకుంటే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రమావత్ మీట్యా నాయక్, సీఐటీయూ జిల్లా కోశాధికారి సుంచు విజేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహా కార్యదర్శి ఉపేందర్, గంగాపురం మహేందర్, వివిధ ప్రజాసంఘాల నాయకులు జోగు ప్రకాష్, బొడ నరేందర్, గిరిజన సంఘం జిల్లా నాయకులు అజ్మీర సురేష్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, కోరుకొప్పుల యాకయ్య, గుగ్గిళ్ళ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



బాణాపురంలో స్మశానవాటిక ఏర్పాటు చేయాలి

- సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని బాణాపురంలో స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఉద్యోగ ప్రకాష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని 5వ వార్డు బాణాపురంలో బుధవారం సీపీఎం పార్టీ శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాఖ కార్యదర్శి భూనాద్రి వెంకటేష్ అధ్యక్షత వహించగా సీపీఎం జనగాం పట్టణ కార్యదర్శిజోగు ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏసి రెడ్డినగర్ బాణాపురంలో సుమారుగా 800 వందల కుటుంబాలు నివసిస్తున్నారని, ఎవరైనా చనిపోతే స్మశాన వాటిక కోసం నెహ్రూ పార్కు దగ్గర మూడు కిలోమీటర్ల దూరం ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టర్ స్పందించి రంగప్ప చెరువు కింద మత్తడి దగ్గర ఉన్నటువంటి ప్రభుత్వ స్థలంలో స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పట్టణ నాయకులు వెలిశెట్టి కృష్ణ, ఆంటీస్ మల్లేష్, పానుగంటి విజయ, ఎండి రజియా బేగం, శ్రీపతి మమత, కృష్ణ కుమారి, వడిగం నాగలక్ష్మి, సింగారపు ఉపేంద్ర, పోలబోయిన రేణుక, సరోజన, పద్మ, బండ రమాదేవి, యాదమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.



జ్యోతిబసు జీవితం నేటి యువతకు ఆదర్శం

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

జ్యోతిబాసు జీవితం నేటి యువతరానికి ఆదర్శమని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆపార్టీ కార్యాలయంలో ఘనంగా జ్యోతిబాస్ 14వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సమావేశానికి జోగు ప్రకాష్ అధ్యక్షతన వహించగా జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి జోతి బసు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ సీపీఎం పార్టీని భారతదేశంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి 9 మంది నాయకులలో జ్యోతిబస్ ఒకరన్నారు. అలాగే పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సీపీఎంని అధికారంలో 34 సంవత్సరాలు నిల్పడంలో ప్రధాన పాత్రను పోషించటం జరిగిందన్నారు. 24సంవత్సరాలు ఏకధాటిగా ముఖ్యమంత్రిగా చేసి భారతదేశ రికార్డు బ్రేక్ చేయడం జరిగిందని తెలిపారు. తన పరిపాలన మొత్తం రాష్ట్రంలో 13 లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందని, దేశంలో మొదటిసారిగా భూసంస్కరణలు అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచాడన్నారు. వారికి నిజమైన నివాళులు అంటే ఈ దేశంలో వామపక్ష ప్రభుత్వాన్ని వామపక్ష పార్టీలో బలోపేతం కావడానికి సీపీఎం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజు, రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఉపేందర్, ప్రకాష్, విజేందర్, నరేందర్, చందు, మహేందర్, ధర్మ బిక్షం, సురేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-జఫర్‌గడ్



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీఎస్ యూటీఎఫ్ ముందుంటుందని జిల్లా ఉపాధ్యక్షుడు, ఎన్నికల అధికారి మంగు జయప్రకాష్ అన్నారు. తిమ్మంపేట ఉన్నత పాఠశాలలో జరిగిన టీఎస్ యూటీఎఫ్ మండల మహాసభలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాతన్ పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆపై మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోరుకొప్పుల రాజుబీ ప్రధాన కార్యదర్శిగా పి.భాను ప్రకాష్, ఉపాధ్యక్షులుగా సిహెచ్. ఉమారాణి, వి.శ్రీనివాస్, కార్యదర్శులుగా ఎస్.సునీతాదేవి, ఎండి. సలావుద్దీన్, బి.బాలోజీ, డి.శ్యామల, కన్వీనర్లుగా పి.మహేందర్, పి.మంజుల, ఎస్. సుస్మిత, జిల్లా కౌన్సిలర్లుగా కే.రంజిత్ కుమార్, ఎం.జయప్రకాష్, టి. సుధాకర్, వసంత్ కుమార్ ఎన్నికైనారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన జిల్లా, మండల నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు.



తమ్మినేనిని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

నవతెలంగాణ-జనగామ

గుండెపోటుతో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించారు. తమ్మినేని ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి డాక్టర్లను అడిగి తెలుసుకుని తమ్మినేని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రెయిన్‌బో యూత్ పరామర్శ

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అందే సిద్దిరాములు కుటుంబాన్ని గ్రామానికి చెందిన రెయిన్ బో యూత్ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్వర్యంలో బుధవారం పరామర్శించి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు మృతుడి భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ వైస్ ప్రెసిడెంట్ బోగం అనూప్, రవి గౌడ్, హరి గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



షాపు ఎదుట విగ్రహం వద్దన్నందుకు రాజకీయం చేస్తున్నారు

- ఫర్టిలైజర్ షాపు యజమాని మాశెట్టి వేణుగోపాల్

నవతెలంగాణ-తరిగొప్పుల



ఎరువుల కోసం వచ్చే రైతులకు ఇబ్బందికలుగుతుందని షాపు ఎదుట విగ్రహం ఏర్పాటు చేయవద్దన్నందుకు రాజకీయం చేస్తున్నారని గద్దె నిర్మాణం ధ్వంసం చేశామనడం బాధకరమని ఫర్టిలైజర్ షాపు యాజమాని మాశెట్టి వేణుగోపాల్ అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గౌడ కులస్థులు దౌర్జన్యంగా తన ఎరువుల దుకాణం ఎదుట సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారని తెలిసి సంఘం మండలాధ్యక్షుడు తాళ్లపల్లి పోషయ్యను కలవడం జరిగిందన్నారు. దుకాణం ఎదుట విగ్రహం ఏర్పాటు చేస్తే రైతులకు ఇబ్బంది కలుగుతుందని నిర్మాణం చేపట్టవద్దని కోరడం జరిగిందన్నారు. అయినప్పటికీ సోమవారం అర్ధరాత్రి సమయంలో ట్రాక్టర్లతో కంకర, ఇసుక, ఇటుక, సిమెంట్ తీసుకువచ్చి గద్దెను నిర్మిచడం జరిగిందన్నారు. దీంతో నిర్మాణం పనులను ఆపించడం జరిగిందే కాని ధ్వంసం చేయలేదన్నారు. దుకాణం ఎదుట విగ్రహం ఏర్పాటు చేసి పొట్టగొట్టే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు.

వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఎండిన పంటలు

నవతెలంగాణ-గంగారం

మండలంలోని 12 గ్రామపంచాయతీలలో గల రైతాంగం సాగు చేసుకుంటున్న వరి, మొక్కజొన్నపత్తి తదితర పంటలు ఎండిపోయినాయని సిపిఐ (ఎంఎల్) గంగారం, కొత్తగూడ సంయుక్త మండల కార్యదర్శి పూనెం ప్రభాకర్ అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు తక్షణం సర్వే నిర్వహించి నష్టపరిహారం అందించాలని పూనం ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గంగారం-కొత్తగూడ మండల ఏజెన్సీ ప్రాంతాల్లో నీటి సౌకర్యం లేక వర్షాధారంగా సాగుచేసిన రైతులు లక్షల రూపాయల ప్రైవేటు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతులు నేడు దిక్కు దోచక ఉన్నారన్నారు. ఎకరానికి ఆహార పంటలకు 25 వేలు, వాణిజ్య పంటలకు 30 వేల నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

అప్పుల పాలైన రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా యుద్ధ ప్రాతిపదికన తక్షణ సహాయానికి జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని ఆ యన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు ఈక బిక్షం, సంయుక్త మండలాల కమిటీ నాయకులు కురసం రంగయ్య,జోగరాములు, కంగాల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ మహాసభలను విజయవంతం చేయండి

- రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత

నవతెలంగాణ-మహబూబాబాద్



ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఖమ్మంలో జరిగే టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత పిలుపు నిచ్చారు. బుధవారం రాష్ట్ర మహాసభల పోస్టర్లను మానుకోటలోని టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం ప్రైవేటీకరణను బలోపేతం చేస్తూ ప్రజాస్వామ్యం, స్వామివాదం, లౌకిక తత్వం, ఫెడరలిజం లాంటి రాజ్యాంగ లక్షణాలకు తిలోదకాలు ఇచ్చే విధంగా ఉందన్నారు. విద్యను ఉమ్మడి జాబితాలో నుండి తొలగిస్తూ కేంద్రం గుప్పిట్లో తీసుకునే కుట్ర జరుగుతుందన్నారు. సిలబస్ హేతుబద్ధీకరణ పేరుతో విద్యలో అశాస్త్రీయ అంశాలను చొప్పించ చూస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాల నిర్లక్ష్య విధానాల వల్ల ఏళ్ల తరబడి అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ఉపాధ్యాయుల కామన్ సర్వీస్ రూల్స్, పండితుల, పీఈటీల అప్ గ్రేడేషన్, సిపిఎస్ విధానం రద్దు, 317 జీవో బాధితుల సమస్యలు అదేవిధంగా కేజీబీవీ, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్, ఆశ్రమ ఐటీడీఏ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు బలాష్టి రమేష్, బొల్లం శ్రీనివాస్, కొమిర ఉప్పలయ్య, సోమ విష్ణువర్ధన్, చీకటి ఉపేందర్, మల్లెల సాంబయ్య, వేదగిరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలను విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు

నవతెలంగాణ-గార్ల



సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో ఐద్వా, డివైఎఫ్ఐ సంఘాల అధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొని విజయవంతం చేసిన మహిళలకు ఐద్వా మండలాధ్యక్షురాలు అలవాల సత్యవతి బుధవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులతో బీజీగా ఉన్నప్పటికీ ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు, యువతులకు, కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్ట్ : ఎస్సై పిల్లల రాజు

నవతెలంగాణ-పెద్దవంగర



మండలంలోని కొరిపల్లి గ్రామంలో సంక్రాంతి రోజున ఓ యువకుడు పై జరిగిన హత్యాయత్నం కేసు నిందితులను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పిల్లల రాజు నిందితుల అరెస్ట్ వివరాలను వెల్లడించారు. ఈ నెల 15 న కొరిపల్లి గ్రామానికి భార్యాపిల్లలతో కలిసి అత్తారింటికి వచ్చిన తుమ్మ దీపక్ రెడ్డి అదే గ్రామానికి చెందిన సాకి యాకయ్య, సాకి సాయికుమార్, సాకి మహేష్, సాకి రాములు కలిసి పాత వ్యక్తిగత కక్షలతో కత్తులు, కర్రలతో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన దీపిక్ రెడ్డి హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అతని భార్య మహేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు తెలిపారు. బుధవారం ఉదయం కొరిపల్లి గ్రామంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితులు పోలీసులకు పట్టుబడ్డారు. ఈ మేరకు నిందితులపై పలు ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాలాజీ, కాని స్టేబుల్స్ మహేష్, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



బాధిత కుటుంబానికి అండగా ఉంటామని జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ అన్నారు బుధవారం మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యురాలు మేకల మంగమ్మ కుమారుడు, బీఆర్ఎస్ యూత్ వింగ్ నాయకుడు మేకల సందీప్ (26) నిన్న ఖమ్మం పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న సందీప్ మరణించడం బాదాకారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి మాజీ ఎంపీటీసీ ఈనెపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జీలకర్ర నాగభూషణం, టిఆర్ఎస్ నాయకులు సతీష్ కవిత, మండల నాయకులు రాయిశెట్టి వెంకన్న ఈనెపెల్లి యాకయ్య గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.



రెండు వందల రోజులకు చేరిన లయన్స్ అన్నదాన సేవలు

నవతెలంగాణ-జనగామ

అన్నం పరబ్రహ్మ స్వరూపం అనీ దాన్ని అవసరార్థులకు వితరణ చేయడం మహా భాగ్యం అని లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ పూర్వ జిల్లా గవర్నర్‌లు కన్న పరశురాములు, డాక్టర్ డి. లవకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం చంపక్ హిల్స్‌లోని మాతా శిశు సంరక్షణ ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా పరిధిలో ఉన్న రీజియన్ 6, 7 సారధుల ఆధ్వర్యంలో గత 200 రోజులుగా జనగామ ప్రభుత్వ మాత శిశు సంరక్షణ ఆసుపత్రి ఆవరణలో నిర్వహిస్తున్న ఉచిత నిత్య అల్పాహార వితరణ కార్యక్రమం జిల్లా గవర్నర్ ఎస్.వెంకటేశ్వర్ రావు మార్గదర్శనంలో విజయవంతమైందని పూర్వ గవర్నర్‌లు అభినందించారు. ఇప్పటి వరకు సుమారు పది లక్షల రూపాయలతో సుమారు 300 మంది అవసరార్థులకు, హాస్పిటల్‌కు వచ్చే పేషెంట్ సహాయకులకు, నిరుపేదలకు నిర్విరామంగా ప్రతినిత్యం అందుబాటులో నాణ్యతతో కూడిన భోజనం అందించడం జరుగుతున్నదని రీజియన్ చైర్మన్‌లు కే. రాజశేఖరరెడ్డి, రాపాక విజయ్, కోఆర్డినేటర్లు జైన రమేష్, శ్రీ బాష్యం రఘు తెలిపారు. ఈ రోజు దాతలుగా ముందుకు వచ్చిన లయన్ ఉప్పుగల్ల రవీందర్, గ్యాట్ లీడర్ లయన్ గంగిశెట్టి ప్రమోద్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ బాధ్యులు మధు, సురేష్, పూర్వ రీజియన్ చైర్మన్లు సి.ఉపేందర్ రెడ్డి, అల్లాడి ప్రభాకర్, నాగబండి రవీందర్, కుర్రేముల యాదగిరి, గ్యాట్ లీడర్ కృష్ణ జీవన్ బజాజ్, జోన్ చైర్మన్ పప్పు వెంకట్ రెడ్డి, బజ్జూరి వేణుగోపాల్, రవీందర్ రెడ్డి, వివిధ క్లబ్‌ల బాధ్యులు అల్లాడి మహేష్, అంబటి రాజయ్య, బీజ్జల నవీన్ గుప్తా, బచ్చు రమేష్,శివరామ కృష్ణ,వెంకట్ మల్లారెడ్డి, ఎంసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

19న డీడీవోలకు అవగాహన సదస్సు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులకు ఆదాయ పన్ను శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 :30 గంటలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో ఇటిడిఎస్ ఫైలింగ్, టాక్స్ చెల్లింపులు, తగ్గింపుపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సుకు అన్ని శాఖల డీడీవోలతో పాటు ట్రెజరరీ, ఆడిట్ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.



అమ్మాయిని ఆశీర్వదించిన పురగిరి క్షత్రియ సంఘం

నవతెలంగాణ-బచ్చన్నపేట

పాలకుర్తిలోని శివం గార్డెన్స్ ఫంక్షనల్ హాల్లో జనగామ జిల్లా మన పెరిక (పురగిరి క్షత్రియ) కుల సంఘం జనరల్ సెక్రెటరీ దొంగరి మహేందర్ దంపతుల కుమార్తె పుష్పలంకరణ జరిగింది. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా పెరిక (పురగిరి క్షత్రియ) సంఘ అధ్యక్షులు శ్రీ ముత్తినేని వెంకటరమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సందెల బాల సిద్దులు హాజరై అమ్మాయిని ఆశీర్వదించి మహేందర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



అయ్యప్ప స్వాముల శబరియాత్ర

నవతెలంగాణ-జనగామ

హరిహర సుతుడైన అయ్యప్ప స్వామికి మండల రోజులు దీక్ష వహించి ఇరుముడి కట్టుకొని జనగామ పట్టణం నుండి బుధవారం శబరిమల యాత్ర కు బయలు దేరారు. జనగామకు చెందిన అయ్యప్ప స్వామి భక్తులు.. జిల్లా కేంద్రంలోని మహంకాళి ఆలయంలో బ్రహ్మశ్రీ పుచ్చా నరసింహ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని కేరళ రాష్ట్రంలోని పట్టణంతిట్ట జిల్లాలోని శబరిమలలోని అయ్యప్ప స్వామి దర్శణం కోసం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఓరుగంటి సంతోష్ కుమార్, గురుస్వామి కస్తూరి వేణుగోపాల్, గురుస్వామి, కొల్లూరి ఆనందం గురుస్వామి, పోతర్ల శ్రీనివాస్ స్వామి, వట్టుపల్లి రేవంత్, గుగులోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
మహబూబాబాద్
గురువారం | జనవరి 18, 2024 | www.navatelangana.com

గుడి నిర్మాణం నిధుల కోసం ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్యపురం గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి టెంపుల్ నిర్మాణం కొరకు ఎండోమెంట్ కమిషనర్ వద్ద 50 లక్షల రూపాయలు మంజూరు ఇప్పించాలని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ట్రస్ట్ నిర్వాహకులు మహబూబాబాద్‌లోని క్యాంప్‌కార్యాలయంలో ఎమ్మెల్యే మురళీ నాయక్‌కు బుధవారం వినతిపత్రం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్టు అధ్యక్షుడు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు కంకటి ఉప్పలయ్య గౌడ్, అయోధ్యపురం సర్పంచ్ తులసి రామ్ నాయక్, సహాయ కార్యదర్శి పూజారి శంకర్ గౌడ్, ట్రెజరర్ బొల్లం సాంబమూర్తి, ట్రస్ట్ సభ్యులు దార్ల రాములు, బొడ్డుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేవుడి ఇత్తడి వాహనాల అపహరణ



నవతెలంగాణ-మరిపెడ

దేవుడి సేవలకు వినియోగించే ఇత్తడి వాహనాలను గుర్తుతెలియని దుండగులు అపహరించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గుండెపుడి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి 150 ఏళ్ల చరిత్ర కలిగి ఉంది. ఈ దేవాలయంలో సేవలకు ఉపయోగించే గరుడ వాహనం, అశ్వవాహనం, ఆంజనేయస్వామి వాహనంతో పాటు అశ్వవాహనం గొడుగు మొత్తం నాలుగు ఇత్తడి వస్తువులు అపహరణకు గురయ్యాయి. దుండగులు దేవాలయం వెనుక భాగంలోని పల్లె ప్రకృతి వనంలో నుంచి ఆలయంలోకి ప్రవేశించారు. దేవాలయంలోని ఓ గదిలో ఉంచిన సుమారు 200 కేజీలు బరువు కలిగిన ఈ సొత్తు విలువ సుమారు రూ.3 లక్షల ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల లక్ష్మీనర్సింహాచార్యులు తెలిపారు. సంఘటన స్థలానికి మరిపెడ సీఐ రాజు సిబ్బందితో చేరుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు.



గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై అదనపు కలెక్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. వివిధ శాఖల అధికారులు తమ, తమ శాఖలకు కేటాయించిన పనులను చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేడుకలు నిర్వహించే స్థలాన్ని అధికారులు సందర్శించి ట్రయల్ రన్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, జెడ్పి సీఈవో రమాదేవి, డిఆర్‌డిఏ పిడి సన్యాసయ్య, ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ, విద్యుత్ శాఖ అధికారి నరేష్, విద్యాశాఖ అధికారి రామారావు, సిపిఓ సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం కావాలి

- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్

నవతెలంగాణ-మరిపెడ

త్వరలో జరగబోయే వరంగల్, నల్గొండ, ఖమ్మం, పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పని చేయాలని, ఎమ్మెల్సీ ఓటు నమోదులో క్రియాశీలకంగా పని చేసి డోర్నకల్ నియోజక వర్గంలో అత్యధికంగా ఓటర్ల నమోదు జరిగే విధంగా కృషి చేయాలని అందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించేలా కృషి చేయాలని, అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించే దిశగా మనమంతా కష్ట పడాలన్నారు. గడప గడపకు తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలు పరస్పర సహకారంతో పార్టీ విజయానికి కష్టపడాలన్నారు. ఎన్నికల్లో కష్టపడ్డ వారికే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పించబడుతుందన్నారు. ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణాధ్యక్షులు తాజుద్దీన్, జిల్లా నాయకులు అప్సర్, ఎస్టీ సెల్ నియోజవర్గ నాయకులు అజ్మీర శ్రీను, మైనార్టీ నాయకులు ఎస్.కె అఫ్జల్ పాషా, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఐల్ మల్లు, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మురళి నాయక్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవ తెలంగాణ-బయ్యారం

మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్‌ను బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్, మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య, పట్టణ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, గౌరిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం : సర్పంచ్

నవతెలంగాణ-గూడూరు

పేద ప్రజలకు ఉచితాలు అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడుగా స్వచ్ఛంద సంస్థలు సైతం ముందుకు రావడం అభినందనీయమని సర్పంచ్ వసంత రమేష్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గాజులగట్టు గ్రామంలో రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పేద ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవలు చేయాలని కోరారు.

డీడీలు కట్టిన యాదవులకు గొర్రెలు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-గార్ల



గత ప్రభుత్వ హయాంలో డిడిలు కట్టిన యాదవులకు తక్షణమే నూతన ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేయాలని ఎంపిటీసి, బిజెపి జిల్లా నాయకురాలు గుండెబోయిన నాగమణి డిమాండ్ చేశారు. మండలంలోని సీతంపేట గ్రామంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరం క్రితం యాదవులకు 80 శాతం సబ్సిడితో గొర్లు ఇస్తామని చెప్పి సుమారు 43 వేల రూపాయల డిడిలు కట్టించుకొని గొర్రెలు పంపిణీ చేయకుండా మోసం చేసిందని మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగా మోసం చేయకుండా డిడిలు కట్టిన గొల్లకుర్మలకు వెంటనే గొర్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు వీర్యా, లాక్ పతి, పూర్ణయ్య, యాదవ సంఘం నాయకులు జక్కుల రమేష్, ఉపేందర్, డిడిలు కట్టిన లబ్దిదారులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ పూర్తి

- తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో 6,488,
- మండలంలో 17,543 దరఖాస్తులు
- ప్రభుత్వ ఆదేశాల అనంతరం వెరిఫికేషన్

నవతెలంగాణ-తొర్రూరు

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో ఐదు గ్యారెంటీ పథకాల అమలుకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి దరఖాస్తులు స్వీకరించి ఆన్లైన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేశారు. తర్వాత వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాత వెరిఫికేషన్ చేస్తామని అధికారులు చెబుతున్నారు. రాబోయే రాబోయే ఎన్నికల దృష్ట్యా కోడ్ రాకముందే హామీల అమలు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. డిసెంబర్ 28 నుంచి ఈ ఏడాది జనవరి 6 వరకు జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డుల్లో 6,488 దరఖాస్తులు, మండలంలోని 29 గ్రామపంచాయతీలో 17,543 దరఖాస్తులను స్వీకరించారు. ఈనెల 17తో ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

దరఖాస్తుల్లో తేడా...

ప్రజాపాలనలో 24,031 దరఖాస్తులు రాగా ఆన్లైన్లో మాత్రం లెక్క తేడా వస్తుంది. అయితే ఇప్పటివరకు 24,031 దరఖాస్తులను ఆన్లైన్ చేశామని తెలిపారు. లబ్ధిదారులు కొంతమంది రేషన్ కార్డులకు కూడా తెల్ల కాగితం మీద దరఖాస్తు రాసుకొని ప్రజాపాలన దరఖాస్తుకు జతచేసి ఇవ్వడం జరిగింది. దీనివలన సుమారు 500 దరఖాస్తుల తేడా కనిపిస్తుంది.



వీటిని ప్రజాపాలన దరఖాస్తుల నుండి వేరు చేసి రేషన్ కార్డు దరఖాస్తులు వేరు చేయడం వలన ఈ తేడా వస్తుందని అధికారులు తెలిపారు.

స్పష్టత కరువు...

ఇతర సమస్యలపై కూడా సుమారు 1000 దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. వాటిపై ఏలాంటి ఆదేశాలు రాలేదని అధికారులు తెలిపారు. కేవలం అభయహస్తం ఐదు గ్యారంటీల దరఖాస్తులు మాత్రమే ఆన్లైన్ చేశారు. ఇతర దరఖాస్తుల విషయంలో రిజిస్టర్లో నమోదు చేయాలా..? లేదా..? వాటిని కూడా ఆన్లైన్ చేయాలా..? అనే దాని కోసం అధికారులకు ఏలాంటి స్పష్టత లేదు.దరఖాస్తులు ఇంటింటి వెరిఫికేషన్ చేస్తే ముందుగా బయటపడేది రేషన్‌కార్డుల విషయమే. కొంతమంది ఆర్థికంగా ఉన్నవారు కార్డులు పొందారు. వాటితో అన్ని రకాల లబ్ది పొందుతున్నారు. అలాంటి వారి కార్డులను ముందుగా తొలగించే అవకాశం ఉంది. కాగా కేవలం అర్హులకు మాత్రమే ఐదు గ్యారెంటీ పథకాలు అమలు అయ్యే పరిస్థితి కనిపిస్తుంది. తదుపరి ప్రభుత్వ ఆదేశాల మేరకు మాత్రమే అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

ఆన్లైన్ పూర్తి : సింగారపు కుమార్, ఎంపీడీవో



ప్రజా పాలన కార్యక్రమంలో 29 గ్రామపంచాయతీల పరిధిలో 17, 543 దరఖాస్తులు వచ్చాయి. వీటిని పూర్తిగా ఆన్లైన్ చేశాము. లబ్ధిదారులు కొందరు రేషన్ కార్డులకు వైట్ పేపర్ పై దరఖాస్తు రాసి గ్యారంటీల దరఖాస్తుకు జత చేసి ఇచ్చారు.ఇలాంటివి సుమారు 500 దరఖాస్తులు వేరుచేసి వీటిని ఉంచాము. తదుపరి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సంగారపు కుమార్ తెలిపారు.

పి.సరస్వతి, మున్సిపల్ కమిషనర్, తొర్రూరు



తొర్రూరు మున్సిపల్ పరి ధిలోని 16 వార్డుల్లో 6,488 ప్రజాపాలన దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 17తో ఆన్లైన్ పూర్తి చేసాము. తదుపరి ప్రభుత్వ ఆదేశాలు రాగానే ఇంటింటి పరిశీలన నిర్వహిస్తాం. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను వేరు చేసి ఉంచాము. ప్రభుత్వ ఆదేశాల మేరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సర్స్వతి తెలిపారు.

అధికారులు అనుసాంధానకర్తలుగా పని చేయాలి

- ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్

నవతెలంగాణ-మరిపెడ

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అధికారులు అనుసాంధాన కర్తలుగా పనిచేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు. బుధవారం మరిపెడ మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ఆహ్వానితులుగా జెడ్పిటిసి తేజావత్ శారద రవీందర్, ప్రత్యేక ఆహ్వానితులుగా కుడితి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాలువల కింద ఇప్పటికి కొన్ని చెరువులకు గొలుసుకట్టు కాలువలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కాలువలను అధికారులు వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆయన సూచించారు. 2004-09 మధ్య చేపట్టిన డీపీఎం 68, వేన్నవరం ఉప కాలువలకు లైనింగ్ పనులు పూర్తి కాలేదని వాటిని వెంటనే పూర్తిచేయాలన్నారు. గ్రామ సర్పంచ్‌ల పది రోజుల్లో పదవీ కాలం ముగిస్తున్న నేపథ్యంలో వారు చేసిన పనులకు గత ప్రభుత్వం బిల్లులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసిందని ఏ శాఖలో చూసిన నిల్ బడ్జెట్‌గా ఉందని కేసీఆర్ ప్రభుత్వం పై ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. రెండు నెలల తర్వాత పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. సర్పంచు, ఎంపీటీసీలు ఎవరు కూడా ఆధైర్యపడవద్దని భరోసా కల్పించారు. ఇప్పటికే పనులు ప్రారంభించుకొని నడుస్తున్న పనులను ప్రభుత్వం క్యాన్సల్ చేయదన్నారు. అనంతరం ఎమ్మెల్యేను తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే. ధన్‌సింగ్, ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్



శేషాయనం, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు తాళ్లపల్లి రఘు, అధికారులు ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష, మిషన్ భగీరథ డీఈ స్వామి, ఏవో వీరాసింగ్, పిహెచ్‌సి డాక్టర్ మానస, హార్టికల్చరర్ అధికారి అనిత శ్రీ, పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాస్ నాయక్, ఆర్ అండ్ బి ఏఇ శివకుమార్, ఎంఈఓ ఫుల్‌చంద్, ఏపీవో మంగమ్మ ఏపీఎం రాములు నాయక్, ఎలక్ట్రిసిటీ ఏఈలు అజయ్, పావని, తదితర శాఖ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

మండలంలోని అబ్బాయి పాలెం గ్రామం శివారు మిషన్ భగీరథలో ఔట్సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు ఉంటే అబ్బాయి పాలెం గ్రామస్తులకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు. మిషన్ భగీరథ కోసం ఆ గ్రామ దళితులు భూములు కోల్పోయారని, వారికి వచ్చిన నష్టపరిహారం తక్కువగా ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.చదువుకున్న యువకులు ఉన్న నేపథ్యంలో నిర్వాసితుల కోట కింద వారికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఆ గ్రామస్తులు భూములు త్యాగం చేశారు. ఉద్యోగాలు మాత్రం బయటి వారికి ఇచ్చారని, దీనిపై ఒకసారి మిషన్ భగీరథ అధికారులు ఆలోచన చేయాలని కోరారు.



జేపీఎస్, ఓపీఎస్ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

- మండల కమిటీ ఆధ్వర్యంలో డోర్నకల్ ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-మరిపెడ

జెపిఎస్, ఓపిఎస్ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం, మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశం అనంతరం కార్యదర్శులు ఎమ్మెల్యేకి వినతిపత్రాన్ని అందజేశారు.భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధిలో గ్రామీణ స్థాయిలో కీలకంగా పనిచేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినట్లుగా వారిని గుర్తించాలని ఎమ్మెల్యేను కోరారు. వారందరిని తక్షణమే రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ జక్కుల నరేష్, సంఘం మండలాధ్యక్షులు దొంతు లెనిన్, కోశాధికారి మిడతపల్లి సుమలత, ప్రధాన కార్యదర్శి రామోజీ, సంఘం సభ్యులు ఎన్.శ్రీరామకృష్ణ,బి.శ్రీలక్ష్మి,వెంకన్న, ఓంకా రెడ్డి, శ్రీనివాస్, మంజుల, శ్రీలత, అనురాధ, సోమేశ్వరి, పి.వెంకన్న, దశరథం, మంజుల, తాహేర, విజయ కుమారి, యాకూబ్ పాషా, లతా ప్రియా దర్శిని, సరిత, లావణ్య, కృష్ణ కుమార్, జ్యోతి, దివ్య, ప్రణయ్, రామ్మూర్తి, అశోక్ కుమార్, రవి, శ్రీలత, ఉమేష్, మౌనిక, ఎం నరేష్, మధుకర్, యామని, ఆశ్ర, రమేష్, సుధాకర్, సృజన, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టు లందరికీ ఇంటి స్థలం, ఇల్లు ఇవ్వాలి

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శి జిన్న లచ్చయ్య

నవతెలంగాణ-మరిపెడ

మండల కేంద్రంలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలం, ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి జిన్న లచ్చయ్య ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్‌ను కోరారు. ఈ మేరకు బుధవారం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై టీయూడబ్ల్యూజే (ఐజేయు) మండలాధ్యక్షులు సత్తార్ పాషా ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంవత్సరం తర్వాత మీ సమస్యలు పరిష్కరిస్తామని అప్పటిదాకా ఓపిక పట్టాలని ఆయన జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి మచ్చ రాజేష్, కోశాధికారి పర్వతం చంద్రశేఖర్, సీనియర్ నాయకులు శ్రీరంగం శ్రీనివాస్, అత్తర్ పాషా, కిరణ్, వీరాంజి, పసునూటి వేణుగోపాల్, పోతుల గోవర్ధన్, రేఖ అశోక్, సభ్యులు గండి నాగరాజ్, చింత వెంకటేష్, దేవరశెట్టి శ్రీశైలం, బోడపాట్ల బోడపట్ల వెంకన్న, గంధసిరి ఉప్పలయ్య, తిరుపతి నాయక్, మూడవతు రవి పాల్గొన్నారు.



బగ్గుమన్న కాంగ్రెస్, టీఆర్ఎస్ పోరు

- శిలాఫలకాలు పగలగొట్టిన కాంగ్రెస్ నాయకులు
- ఎమ్మెల్యేను ఆహ్వానించిన రాలేదన్న సర్పంచ్
- ప్రోటోకాల్ ప్రకారమే శిలాఫలకాలపై పేర్లు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ మండలంలోని హరిపిరాల గ్రామంలో స్థానిక టిఆర్ఎస్ సర్పంచ్ రావుల మమత జగదీశ్వర్ రెడ్డి గ్రామంలో అభివృద్ధి పనులను శంకుస్థాపన చేయడానికి ముహూర్తం ఖరారు చేసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ఆహ్వానించిన రాకపోవడంతో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, ఉపసర్పంచ్, స్థానిక నాయకులు గ్రామంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్, గ్రంథాలయ నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక గ్రామ కాంగ్రెస్ నాయకులు శిలాఫలకాలను పగలగొట్టి ధ్వంసం చేశారు. దీంతో గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను ప్రారంభిస్తే తప్పేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రజల అవసరాల కోసం వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చాలా ఇబ్బందుల పడి మిషన్ భగీరథ ట్యాంక్‌ను పూర్తిచేసి ప్రజలకు మంచి నీరు అందివ్వడానికి, గ్రామంలో యువకుల కోసం గ్రంథాలయ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంభ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేను ఆహ్వానించామని, శిలాఫలకాలపై ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే, మంత్రుల పేర్లు ముద్రించామని అయినా ఇలా అడ్డుకోవడం శిలాఫలకాలు పగలగొట్టడం మంచిది కాదని స్థానిక నాయకులన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రావుల మమత జగదీశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ చెంచర్ల రాజు, ఎంపీటీసీ వల్లపు గోపమ్మ, వార్డు సభ్యులు మురళి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యేను ఆహ్వానించాం : సర్పంచ్ రావుల మమత జగదీశ్వర్ రెడ్డి

వేసవిలో ప్రజావసరాల దృష్ట్య గత ప్రభుత్వంలో నిర్మాణాలు చేసినప్పటికీ ప్రారంభించకపోవడంతో ప్రారంభ కార్యక్రమానికి యశస్విని రెడ్డిని స్థానిక ఉపసర్పంచ్ రాజుతో కలిసి ఆహ్వానించామని ప్రారంభ



కార్యక్రమానికి వేచి చూసినప్పటికీ రాకపోవడంతో మేమే ప్రారంభించామని, కొద్దిసేపట్లోనే స్థానిక నాయకులు శిలాఫలకాలను పగలగొట్టి విధ్వంసం చేశారని, ఇలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో, మంత్రి సీతక్కకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు భూమి పూజకు తరలిరావాలి



- టీడీపీ మండలాధ్యక్షుడు బైన బిక్షపతి

నవతెలంగాణ-పెద్దవంగర

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో నేడు తలపెట్టిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఏర్పాటు భూమి పూజ కార్యక్రమానికి టీడీపీ శ్రేణులు భారీ ఎత్తున తరలిరావాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు బైన బిక్షపతి పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. సామాన్యుల్లో రాజకీయ చైతన్యం తీసుకురావడంతో పాటుగా పేదల అభ్యున్నతికి ఎన్టీఆర్ ఎంతో కృషి చేశాడని కొనియాడారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకుని నేడు పాలకుర్తిలో చేపట్టే విగ్రహ ఏర్పాటు భూమి పూజకు కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం | జనవరి 18, 2024 | www.navatelangana.com

గంజాయి పట్టివేత.. ఇద్దరి రిమాండ్



నవతెలంగాణ -మహాముత్తారం

ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకుని ఇద్దరిని రిమాండ్‌కు తరలించిన ఘటన బుధవారం మహాముత్తారం మండలం యమన్ పల్లి ప్రధాన కూడలిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై దాసరి సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం... యామన్‌పల్లి శ్రీశ్రీనివాస మెడికల్ షాప్ ముందు పోలీసులు తనిఖీలు చేపట్టారు. మహారాష్ట గడ్చిరోలి జిల్లా సీరోంచ పరిధి పెంటిపాకకు చెందిన దుర్గం మిలింద్(సివిల్ కాంట్రాక్టర్), దుర్గం సతీష్(కూలీ) ఇద్దరు మహారాష్ట్ర నుండి గంజాయి తెచ్చి మహాముత్తరం మండల పరిధి గ్రామాల్లో సరఫరా చేయడానికి వచ్చారు. వారిని పోలీస్ కానిస్టేబుల్‌లు రాజేందర్, ఎండి మసుక్ అనుమానించి తనిఖీ చేయగా 980గ్రాముల గంజాయి పట్టుబడింది. వారి నుంచి గంజాయితోపాటు 2 సెల్‌ఫోన్స్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కి తరలించినట్టు ఎస్సై తెలిపారు.



జాతర పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- మండల స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్

నవతెలంగాణ-రేగొండ

ఫిబ్రవరిలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మండల స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్ కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము బుధవారం మండలం లోని తిరుమలగిరి శివారు బుగులోని గుట్టల వద్ద జరిగే సమ్మక్క సారలమ్మ జాతర స్థలాన్ని సంబంధిత అధికారులతో ఆయన పరిశీలించారు. భక్తుల సౌకర్యం జాతరలో తాగునీరును అందుబాటులోకి తీసుకురావాలని, అలాగే భక్తుల స్నానాల ఘట్టాల వద్ద, తాత్కాలిక డ్రెస్సింగ్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. అలాగే వాగు వద్ద ఉన్న చిన్న కట్ట తెగిపోయిందని మరమ్మతు చేయించాలని పీఆర్ అధికారులకు సూచించారు. అనంతరం సమ్మక్క సారలమ్మ గద్దెలను సంబంధిత స్థలాన్ని పరిశీలించారు. జాతరకు వచ్చే సందర్శకులకు జాతరలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్ల రాణిమధుసూదన్, ఎంపీటీసీ గంట గోపాల్, ఎంపీడీవో సురేందర్, ఎంపీఓ రాంప్రసాద్, పిఆర్ ఏఈ సతీష్ బాబు, సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, మమత, గ్రామస్తులు విజేందర్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో మంత్రుల పర్యటన

- గట్టమ్మతల్లిని దర్శించుకున్న మంత్రులు
- మేడారంలో శానిటేషన్ షెడ్ ప్రారంభం
- పూజారుల అతిథి గృహ సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ - ములుగు







ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో బుధవారం పంచాయతీరాజ్, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క,అటవీ,పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పర్యటించారు. ముందుగా గట్టమ్మ తల్లిని దర్శించుకున్నారు. ములుగు జిల్లా కు వచ్చిన మంత్రులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పి శబరిష్ స్వాగతం పలికారు. మేడారం మహాజాతరలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. మొదటి సారి మంత్రి హెూదాలో కొండ సురేఖ ములుగు జిల్లాకు రావడం పట్ల కొండ సురేఖ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మేడారంలో పంచాయతిరాజ్ ఇంజినీరింగ్ విభాగంను, రూ.20 లక్షలతో నిర్మించిన శానిటేషన్ షెడ్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మేడారం మహా జాతర సమయంలో కోటిమందికి పైగా సందర్శకులు వచ్చే అవకాశం ఉంటుందని, శానిటేషన్ విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు జరిగేలా చూడాలని అన్నారు. అనంతరం మేడారంలో పూజారులు అతిథి గృహం సముదాయ నిర్మాణా పనులకు మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు. రూ.1.5 కోట్లతో మేడారం పూజారుల ప్రత్యేక అతిథిగృహం సముదాయ పనులకు శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ మేడారం గిరిజన జాతర లో పూజారులు పాత్ర కీలకంగా ఉంటుందని, వారి కోసమే ప్రత్యేకంగా ప్రభుత్వం 10 గదులలో అతిథి గృహ నిర్మాణం చేపడుతుందని అన్నారు. వచ్చే జాతర సమయానికి ఈ అతిథి గృహం అందుబాటులోకి వస్తుందని అన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు.



జ్యూట్ బ్యాగులనే వినియోగించాలి

మేడారం మహా జాతర లో జ్యూట్ బ్యాగులనే వినియోగించాలని మంత్రులు కొండా సురేఖ , దనసరి సీతక్క తెలిపారు. బుధవారం మేడారం లోని సమ్మక ఆదివాసి భవన్‌లో ఐటీడీఏ ఆధ్వర్యంలో 'మేడారం జాతర లో ప్లాస్టిక్ కవర్ వద్దు - కాటన్ సంచి ముద్దు' అనే నినాదం ఉన్నా పోస్టర్, కాటన్ బ్యాగ్‌లను వారు ఆవిష్కరించారు. మేడారం మహా జాతరలో ప్లాస్టిక్ కవర్ బదులుగా కాటన్ బ్యాగులను ఉపయోగించాలని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రుల వెంట జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శభరిష్ ,ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ, అదనపు కలెక్టర్(రెవెన్యూ) వేణుగోపాల్, పంచాయతీ అధికారి వెంకయ్య, అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, దేవాదాయశాఖ అధికారి, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



పెట్రోల్ బంక్‌లను జీసీసీ మేనేజర్ పరిశీలన

నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రంలోని తాడ్వాయి, గంగారం గ్రామపంచాయతీ పరిధి అన్నారం జీసీసీ పెట్రోల్ బంక్‌లను బుధవారం ఏటూర్‌నాగారం ఐటీడీఏ జీసిసి మేనేజర్ దేవ్ పరిశీలించారు. మేడారం జాతర వాహనాలు రద్దీగా ఉండడం వల్ల పెట్రోల్ బంకుల్లో నిరంతరం పెట్రోల్ ఉండాలని సిబ్బందికి సూచించారు. లైటింగ్ పనులను కూడా పరిశీలించారు. తాడ్వాయి బంకులో లైటింగ్ విరజిమ్ముతుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. వాహనదారులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని సూచించారు. పీఆర్ కోడ్ లతోపాటు వాహనదారులు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- స.హ చట్టం రక్షణ వేదిక మండల అధ్యక్షుడు కుమార్‌యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలికలపై నిత్యం దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .ఇంటా,బయట అనేక ఆంక్షలు ఉంటాయని, ఆడపిల్లల జీవించే హక్కు మగపిల్లల జీవించే హక్కు లా గౌరవింపబడడం లేదన్నారు. అమ్మాయి పుడుతుందని తెలిసినప్పుడు భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారన్నారు. అమ్మాయిలకి సురక్షితంగా ఉండే వాతవరణం ఉండి, చక్కని చదువు ఉండి, ఆరోగ్యకరమైన జీవితం గడపగలిగే అవకాశం ఉంటే వారు తల్లులుగా, వ్యాపార వేత్తలుగా, గృహిణులుగా, రాజకీయ నేతలుగా ఎదిగి దిశానిర్దేశం చేయగలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ, మహిళా దినోత్సవానికి ఇచ్చిన ప్రాధాన్యత బాలికల దినోత్సవానికి కూడా ఇవ్వాలని అన్నారు. ఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వాలు అన్ని వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శి శనిగల లక్ష్మన్, కార్యదర్శి బండి సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజల పక్షపాతి 'నవతెలంగాణ' పత్రిక

- ప్రజలకు, ప్రభుత్వానికి పత్రికలు వారధిగా పనిచేయాలి
- రాష్ట పంచాయతీరాజ్, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ-ములుగు



నవతెలంగాణ పత్రిక ప్రజల పక్షపాతి అని,ప్రజలకు, ప్రభుత్వానికి పత్రికలు వారధిగా పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం గట్టమ్మ దేవాలయం ప్రాంగణంలో నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ పిట్టల మధుసూదన్, జిల్లా ఇన్‌చార్జి గౌస్ పాషా, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శబరిష్‌తో కలిసి నవ తెలంగాణ 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ నవతెలంగాణ పత్రిక నిత్యం ప్రజల కోసమే పనిచే స్తుందని, ప్రజా సమస్యలను వెలుకుదీస్తూ పరిష్కార దిశగా పనిచేస్తుందన్నారు. పత్రిక గతంలో పేద ప్రజల సమస్యపై ఎన్నో కథనాలు రాసి మంచి గుర్తింపు పొందిందని, అదే తరహాలో ఇప్పుడు కూడా ప్రజలకు మంచి జరిగే కథనాలు రాసి మరిన్ని మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, పీసీసీ కార్యదర్శి మల్లాడి రామిరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేంద్ర గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ, ములుగు వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, ములుగు పట్టణ అధ్యక్షులు చింతల బిక్షపతి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్, ఇమ్మడి రాజు యాదవ్, దుడబోయిన వేణు యాదవ్, పొదాల ఓంప్రకాష్, ఎండి లాల్ పాషా, ముదం వేణు, గంద్రత్ ప్రవీణ్, కుందే రాజు, తదితరులు పాల్గొన్నారు.



రాజ్యలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-పలిమెల

పలిమెల మండలంలో రాజ్యలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ జనగామ ప్రభాకర్ అధ్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి చీరలు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జవ్వాజి పుష్ప లత తిరుపతి, బీజేపి మండల అధ్యక్షులు నిరంజన్, పెద్దపల్లి జిల్లా టీజీఓ అధ్యక్షులు రవీందర్, న్యాయవాది నవీన్ పాల్గొన్నారు

క్రీడల్లో గెలుపోటములు సహజం

నవతెలంగాణ -మహాముత్తారం

క్రీడాలల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడినవారు కంగిపోకుండా పడి లేచే కెరటంలా ప్రయత్నించాలని రత్నం లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మహా ముత్తారం మండలం లోని యామన్‌పల్లిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. మొదటి బహుమతి, ద్వితీయ బహుమతితో పాటు షీల్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో అత్యుత్తమ ప్రతిబ కనబర్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. యువత ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ టోర్నీకి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.





'ప్రయివేటుపరంతో సింగరేణి క్యాంటీన్లు అధోగతి'

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణిలో ఉద్యోగుల ఆకలి దప్పులు తీర్చే క్యాంటీన్‌లను ప్రైవేటు పరం చేయడంతో వారి అవసరాలను సకాలంలో తీర్చడంలో విఫలం చెంది అధోగతి పాలవుతున్నాయని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య ఆరోపించారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయం బాతాలరాజ్ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సింగరేణి కార్మికులతో కంపెనీ క్యాంటీన్లు నడిపేదని, కార్మికులకు సకాలంలో నాణ్యమైన టీ,టిఫిన్స్, తినుబండారాలు అందించేదని గుర్తు చేశారు. ఇటీవల సింగరేణిలో ప్రైవేటీకరణలో భాగంగా క్యాంటీన్లను కూడా సంపూర్ణంగా ప్రైవేటీకరించడంతో కాంట్రాక్టర్లు కంపెనీ నిబంధనలకు లోబడి క్యాంటీన్లు నడపడం లేదని ఆరోపించారు. నాణ్యత లేని టీ,టిఫిన్లు, తినుబండారాలు కార్మికులకు అందిస్తున్నారని, అది కూడా డ్యూటీ వేళల్లో కార్మికులకు అందించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కాంట్రాక్టర్లను కార్మికులు నిలదీయగా సింగరేణి యాజమాన్యం తమకు సకాలంలో బిల్లులు చెల్లించడం లేదంటూ దాటవేస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని సింగరేణి అధికారులకు, గుర్తింపు సంఘం నాయకులకు విన్నవించినా లాభం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన సీఎండీ బలరాం కాంటీన్లపై దృష్టి సారించి కార్మికుల అవసరాలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్‌యూఎస్ నాయకులు దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, కాసర్ల ప్రసాదరెడ్డి, రాళ్ల బండి బాబు, కే లింగయ్య, ఎరెంటి శ్రీధర్, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు
- మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి



గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ అనిల్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ..... 2023 జనవరి 25న పాత ఎర్ర చెరువులో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇంటి నెంబర్లు కేటాయించాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నవంబర్‌లో ఫేజ్-2 డబుల్ బెడ్ రూమ్ కింద కేటాయించిన రూములకు లబ్దిదారులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాత ఎర్ర చెరువు సర్వే నెంబరు 280, 281, 282, 283, 284, 285, 286లో గుడిసెలు వేసుకున్న పేదలు సంవత్సరం కాలంగా నివాసం ఉంటున్నారని అన్నారు. నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, మున్సిపాలిటీ పాలకపక్షం స్పందించి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఫేజ్-2కింద డబల్ బెడ్ రూమ్‌లలలో రూము నెంబర్లు ఇచ్చి, బ్లాకు నెంబరు కేటాయించి, లబ్దిదారులని ఎంపిక చేసినాఇప్పటివరకు ఇండ్లు కేటాయించకపోవడం దారుణమని అన్నారు. గతంలో లబ్ధి దారులు ఎంపికలో అవకతవకలు జరిగితే రీ ఎంక్వయిరీ చేయాలని కోరారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పేదల గుడిసెల్ని ముట్టకూడదని కోరారు. జగిత్యాలలో గుడిసెలు కూల్చివేసి పేదలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, అక్రమంగా జైలుకు పంపిన పేదలందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వెలిశెట్టి రాజయ్య, పోలేము రాజేందర్, గుర్రము దేవేందర్, ఏ శ్రీకాంతు, రజిని, చిన్న రాజేందరూ, రాజు, వి లక్ష్మి, ప్రీతి, స్మరణ్, రమేషు, శేఖర్, రవికుమార్, మహేందర్, స్వర్ణలత, శ్రీధర్, రోజా, తదితరులు పాల్గొన్నారు.

శరీర దారుఢ్యానికి, మానసికోల్లాసానికి క్రీడలు

- శ్రీపాధ ట్రస్ట్ చైర్మెన్ దుద్దిళ్ళ శ్రీను బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



శరీర దారుఢ్యానికి, మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయిని శ్రీపాధ ట్రస్ట్ చైర్మెన్ దుద్దిళ్ళ శ్రీను బాబు అన్నారు. బుధవారం సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన శ్రీపాద కప్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతి వెంకీ ఎలెవన్స్ జట్టుకు లక్ష రూపాయలు,రెండవ బహుమతి చక్ దే జట్టుకు రూ.50 వేలు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువకులు క్రీడల్లో రాణించాలని, క్రీడలపై మక్కువ పెంచుకోవా లన్నారు. మారుతున్న జీవన విధానం లో క్రీడలు అవసరం అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజము, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు దుద్దిళ్ల అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం



రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని గాంధీనగర్ గ్రామ శివారులోని మిషన్ భగీరథ కార్యాలయంలో మిషన్ భగీరథ ఎండోమెంట్, డీఆర్‌డీఓ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మిషన్ భగీరథ ప్లాంట్‌ను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ కాంపోజ్‌లో 120 మంది సిబ్బంది పనిచేయాల్సి ఉండగా 80 మంది మాత్రమే పనిచేస్తున్నారన్నారు. వారితో 12 నుండి 14 గంటలు పని చేపిస్తూ పనిభారం మోపుతున్నారన్నారని, కార్మిక చట్ట ప్రకారం 8 గంటలే పని చేయాలన్నారు. మిగతా 40 మందిని విధుల్లోకి తీసుకొని పని భారం తగ్గించాలన్నారు కాంట్రాక్టర్ స్వలాభం కోసం తక్కువ సిబ్బందిని పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. ఫిబ్రవరి 1వరకు మళ్లీ వచ్చి మిషన్ భగీరథను పరిశీలిస్తానని, మిగతా సిబ్బంది ఉండాలన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర ఉన్నందున నీటీ లీకేజీల సమస్యలుంటే మరమ్మతు పనులు పూర్తి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం ఇప్పటినుండే నివేదిక తయారు చేసుకుంటే వేసవిలో మంచినీటి సమస్య లేకుండా చూడొచ్చని అన్నారు. ఎస్ఈ మాణిక్యాలరావు, డీఈలు పరమేశ్వరి, మధు, ఈఈ నిర్మల, ఏఈలు రంజిత్,ప్రశాంత్, గాంధీనగర్ సర్పంచ్ మాదం మమత సుధాకర్, డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తం, ఎంపీడీవో అరుంధతి, తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

మొగుళ్ళపల్లి : పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని ఇప్పలపల్లి, గణేష్‌పల్లి గ్రామాలల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కింద ఒక్కొక్క గ్రామ పంచాయతీ బిల్డింగ్‌కు సుమారు రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు.అనంతరం సర్పంచ్ తిప్పారపు యుగేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సొంత ఖర్చులతో అధికారం లేనప్పుడు గణేష్ పల్లె గ్రామానికి మొరంపోయించి, బోర్రాయి ఇచ్చినట్లు గుర్తు చేశారు. గణేష్ పల్లి నుండి పర్లపల్లి వరకు ఇటీవల వరదలకు కొట్టుకుపోయిన రోడ్డుకు మరమ్మత్తులు చేయిస్తానని అన్నారు. గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న బావిని పూడ్చేందుకు, గ్రామపంచాయతీ కాంపౌండ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో గత వరదల ఉధృతికి 124 చెరువులు తెగిపోయాయని, ఒక్క చెరువు కూడా మంజూరు కాలేదని తాను గెలిచిన తర్వాత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వర్షాకాలం వరకు శాశ్వత మరమ్మత్తులు చేయిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో 185 గ్రామాలు260 ఆమ్లెట్ గ్రామాలు ఉన్నాయని వాటి అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించే దిశగా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానన్నారు. ఆయన వెంట డీపీఓ ఆశాలత, ఎంపీపీ సుజాత సంజీవరెడ్డి, జెడ్పీటీసీ సదయ్య, ఎంపీడీవో కృష్ణవేణి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సుధాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమారస్వామి, నాయకులు కటంగూరి రాంనరసింహారెడ్డి, పోలునేని లింగారవు, రమేష్, రాజు, రఫీ, పున్నం చందర్ రావ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.





అనుమతి లేకుండానే వెంచర్ ఏర్పాటు !

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ధర్మరావుపేట రోడ్డు సిరిగినేని బాబురావు ఇంటి ఎదురుగా అనుమతి లేకుండా ఒక వెంచర్ ఏర్పాటు చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ లేఅవుట్ తదితర అనుమతి లేకుండానే రోడ్లు వేసి ప్లాట్లుగా విభజించిఆ ప్లాట్లను సేల్‌కు కూడా పెట్టినట్లు సమాచారం. కాగా దాదాపు 5 ఎకరాల పంట పొలంలో ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్డుపక్క ఉండడంతో ముందుగా ఒక ప్రహరీ ఏర్పాటు చేసుకొని అందులో రోడ్లు వేసి ప్లాట్‌గా విభజించి విక్రయాలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఆ ప్లాట్ల సమీపంలో కోట కాలువ ఉండడం తో దాని సమీప భూమిని కూడా ఆక్రమించినట్లు తెలిసింది. కాగా రెవెన్యూ గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి ప్లాట్ యజమానిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.




ఆ వెన్నుపోటు 'కబాలి' ఎవరో ?

- మంత్రి దుద్దిళ్ల వ్యాఖ్యలతో కబాలి టీమ్‌లో మొదలైన వణుకు !
- వెన్నుపోటు దారులపై చర్యలకు సిద్ధం ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

తన వెంటే ఉంటూ తనకు, కాంగ్రెస్ పార్టీకి నమ్మకద్రోహం చేయాలనే పన్నాగం పన్ని ప్రత్యర్థితో చేతులు కలిపిన ఆ వెన్నుపోటు దారులెవరో తనకు తెలుసని ఇటీవల కాటారం, మల్హర్ మండలాల్లో నిర్వహించిన కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది. ఇంతకు ఆ కబాలి ఎవరనేది ఇప్పుడు కాటారం డివిజన్ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఆ కబాలి టీమ్ పై సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆ కబాలి, కబాలి టీమ్ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. మంథని నియోజకవర్గం నుంచి ఐదవసారి శాసన సభ్యుడిగా భారీ మెజార్టీతో ఎన్నికై, తెలంగాణ ఐటీ,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి



మొదటిసారిగా మల్హర్, కాటారం మండలాల్లో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న దుద్దిళ్ల శ్రీదర్‌బాబు చేసిన కీలక వ్యాఖ్యలు కాంగ్రెస్ వెన్నుపోటు దారుల్లో వణుకు మొదలైంది. తన వెంటే ఉంటూ తనకు నమ్మకద్రోహం చేయాలని ప్రత్యర్థుల చేతిలో కీలుబొమ్మలుగా మారినా వారెవరో తమకు పేరుపేరునా తెలుసని దుద్దిళ్ల పదేపదే వ్యాఖ్యానించడంతో ఆ కబాలి టీమ్ లో వణుకు పుట్టినట్లుగా తెలుస్తోంది. ప్రతి ఎన్నికల్లోనూ దుద్దిళ్ల ప్రక్కనే ఉంటూ ప్రత్యర్థికి మేలు చేసే కార్యక్రమం ఆ కబాలే చేశాడని,దానికి ప్రతి ఫలంగా భారీగా సొమ్ము సైతం తీసుకున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇంతటి నమ్మక ద్రోహం చేసిన,అతగాడి టీమ్ తో చేయిస్తున్న వెన్నుపోటు దారులపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలకు సిద్ధమైనట్లుగా విశ్వసనీయత సమాచారం.కబాలి టీమ్ పై ఎలాంటి చర్యలు ఉంటాయోని పలువురు కాంగ్రెస్ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వెన్నుపోటు పొడిసెందుకు పన్నాహం పొందిన ఆ కబాలి, అతగాడి టీం దారులపై ఇటీవల దుద్దిళ్ల శ్రీనుబాబు సైతం డేగకన్నుతో పసిగట్టినట్లుగా సమాచారం.ఏది ఏమైనా ఇలాంటి చిడపురుగులను కుకటపు వెళ్ళకానుంచి పీకి పారేయ్యాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - ములుగు

ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలకు ములుగు జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్ ఆధ్వర్యంలో బుదవారం జిల్లా టీమ్ సభ్యులు మల్లన్న కు శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల చిత్రపటాన్ని, ప్రసాదం బంగారం, ఇచ్చి శాలువాతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మాదం రజినీ కుమార్, జిల్లా టీమ్ సభ్యులు మార్త శ్రీనివాస్, రెడ్డి రఘు, వనం రవీందర్, భూశెట్టి శ్రీకాంత్, మాలోత్ యాక రాజు తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

- పాల్గొన్న దుద్దిల్ల శ్రీను బాబు

నవతెలంగాణ-మహదేవపూర్

కాటారంలో శ్రీ రాజరాజేశ్వర హాస్పిటల్ యాజమాన్యం నూతన సంవత్సర క్యాలెండర్-2024ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాటారం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సమాజంలో విలేకర్ల పాత్ర కీలకం

- మహాదేవపూర్ ఎస్సై కే ప్రసాద్

నవతెలంగాణ-మహదేవపూర్

సమాజంలో పాత్రికేయుల పాత్ర చాలా గొప్పది, కీలకమని మహాదేవపూర్ ఎస్సై కే ప్రసాద్ అన్నారు. మహాదేవపూర్ మండలంలో స్థానిక పోలీస్ స్టేషన్లఓ ఓ పత్రిక క్యాలెండర్-2024ను ఆయన బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలబడేదే జర్నలిజం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేకరి తూడిచెర్ల దుర్గయ్య, ఎంఆర్‌పిఎస్ మండల అధికార ప్రతినిధి మంతేన రవితేజ, యాదవ్ సంఘం యూత్ మండల అధ్యక్షులు పిడుగు బాపు, హెడ్ కానిస్టేబుల్ ఉపేంద్ర, కానిస్టేబుల్ చంద్రమోహన్, స్వామి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



యాదవ సంఘం గ్రామ శాఖ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని రాపల్లికోట గ్రామ యాదవ సంఘం గ్రామ శాఖ కమిటీని యాదవ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు కాత్రేవుల లచ్చయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షుడు కాటవేన రాజయ్య ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా పంచిక మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా కల్ల గట్టయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా జాగరి చిన్న రాజయ్య, కార్యదర్శి అనుముల రవి, కోశాధికారి కాత్రేవుల దేవేందర్, కార్యవర్గ సభ్యులు, మల్లీవేన బాణేష్, కత్తెరసాల, బట్టి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు సంఘ నాయకులు పాల్గొన్నారు



కర్కపల్లిలో విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర

నవతెలంగాణ-గణపురం

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉద్దేశించిన విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రను బుధవారం కర్కపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పొట్ల నగేష్, జిల్లా వైద్యాధికారి మధుసూదన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేసేలా చూడాలన్నారు.

జయశంకర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి

నవతెలంగాణ-మహాదేవపూర్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఓ దుండగుడు ధ్వంసం చేసిన విషయం విధితమేనని, ఈ ఘటనపై ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి స్పందించి బుధవారం మాట్లాడారు. తెలంగాణలో ఎంతో గౌరవప్రదమైన ప్రొఫెసర్



జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా బాధాకరమని అన్నారు. తెలంగాణ తీసుకొచ్చిన మహానియుడికి ఇచ్చే గౌరవం ఇదేనా అని అన్నారు. జయశంకర్ సార్ మన మధ్యన లేకున్నా తెలంగాణ రాష్ట్ర ప్రజలలో చిరకాలం నిలిచిపోతాడని అన్నారు. తెలంగాణ రావడం కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని జయశంకర్ సర్‌ను కొనియాడారు. ఈ దారుణానికి పాల్పడిన దుండగుడిని పోలీసులు గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా సచిన్‌ను ప్రకటించాలి

నవతెలంగాణ -మహాముత్తారం

కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గా గొమాస సచిన్ నేతకానీని ప్రకటించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బంజారా గిరిజన సమైక్య సంఘా ప్రధాన కార్యదర్శి, మహాముత్తారం కాంగ్రెస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ రూబిన్ నాయక్ కోరారు. బుధవారం మండలకేంద్రం లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అభ్యర్థిగా గోమాసే సచిన్ నేత నేతకానీ ని అధిష్టానం ప్రకటించాలని డిమాండ్ చేసారు. బడుగు బలహీన వర్గాల కొరకు



పార్లమెంట్ పరిధిలో అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ నేటి యువతకి ఆదర్శంగా నిలుస్తున్నారని, అంబేద్కర్ బాటలో నడుస్తూ కరోనా కాలంలో పేదలకు నిత్యావసరాలు సరుకులు మాస్కులు, శానిటైజర్స్, సబ్బులు పంపిణి చేసి ఉదారత చాటుకున్నాడని అన్నారు. సంద్రుపల్లి గ్రామంలో రేషన్ షాప్ ఏర్పాటు చేయించి గ్రామస్తుల కష్టాలు తీర్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన జాతులను ఏకం చేసి వారి ఓటు బ్యాంక్ కాంగ్రెస్ వైపు మల్లడంలో కీలక భూమిక పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జెశ్రన్ కుమార్

నవతెలంగాణ - ములుగు

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమశాఖ ఆద్వర్యంలో ములుగు జిల్లాలోని మైనారిటీ గురుకుల బాలికల (ఇంగ్లీష్ మీడియం) పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్మీడియట్ ఏంపీసి, బైపీసీ మొదటి సంవస్తతరం ప్రవేశం పొందడానికి అర్హతగల విద్యార్థులు ఈనెల 18 నుండి ఫిబ్రవరి 6 లోపు ఆన్‌లైన్ www.tmreis.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎన్. జెశ్రన్ కుమార్ బుధవారం ప్రకటనలో కోరారు. ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అభ్య ర్థులు నేరుగా మైనార్టీ గురుకుల పాఠశాల/కళాశాలలో ప్రకటించిన తేదీల్లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 5వ తరగతిలో మైనార్టీ విద్యార్థులకు 60 సీట్లు, బీసీ- 10, ఎస్సీ-5, ఎస్టీ-3, ఓసీ-2 కలిపి మొత్తం 80 సీట్లు ఉన్నాయని చెప్పారు. మైనారిటీ విద్యార్థులకు మాత్రమే పాఠశాలలో 6, 7, 8వ, కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో ఉన్న ఖాళీలకు కూడా ప్రవేశాల కోసం దరఖాస్తు తీసుకుంటున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1,50,000 పట్టణంలో వార్షిక ఆదాయం రూ.2,00,000 లోపు ఉండాలని తెలిపారు. ఆన్ లైన్ లో గానీ, లేదంటే పాస్ పోర్ట్ సైజ్ ఫోటో , ఆధార్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం గాని స్టడీ సర్టిఫికేట్, కుటుంబ ఆదాయ సర్టిఫికేట్, కులం సర్టిఫికేట్ (అవసరమైనచో), నివాస ధృవీకరణ సర్టిఫికేట్ ఇతర వివరాలతో జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి కార్యాలయంలో గాని, సమీప మైనారిటీల గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించొచ్చని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం : ప్రిన్సిపాల్ శైలజ

నవతెలంగాణ - ములుగు

టీఎంఆర్ఎస్ దేవగిరిపట్నం పాఠశాలలో 2024 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఈనెల 18 నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని టిఎస్ఆర్ఎస్ దేవగిరిపట్నం ప్రిన్సిపాల్ శైలజ బుధవారం తెలిపారు. వచ్చేనెల ఫిబ్రవరి 6వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. ముస్లిం క్రైస్తవులు పార్సీలు,జైనులు సిక్కులు బౌద్ధులతో సహా నాన్ మైనారిటీ ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఐదో తరగతిలో అడ్మిషన్ తీసుకోవచ్చని తెలిపారు. ఐదో తరగతిలో ముందుగా వచ్చిన ముస్లింలకు అవకాశం ఉంటుందని, నాన్ మైనారిటీ కోటాలో లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. వెబ్సైట్ www.tmreistelangana.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు 7995057915లో సంప్రదించాలని ఆమె కోరారు.





మేడారం జాతరకు పోటెత్తుతుతన్న సందర్శకులు

ములుగు జిల్లా తాడ్వాయి మండంలోని మేడారం మహా జాతర సందర్భంగా సందర్శకులు ముందస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు. దీంతో బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లానుంచే కాకుండా ఇతర జిల్లాలు, నుంచి సందర్శకులు భారీగా తరలిరావడంతో మేడారంలో సందడి నెలకొంది.

నవతెలంగాణ - తాడ్వాయి





అధైర్య పడొద్దు... అండగా ఉంటాం...

- అఖిల బారత యాదవ మహా సభ

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు అని అండగా ఉంటామని అఖిల బారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మేకల సంపత్ యాదవ్ అన్నారు. మండలంలోని ఇప్పులపల్లి గ్రామంలో ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కొడపర్తి రమేష్ కుటుంబాన్ని బుధవారం పరమర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేసి భరోసా కల్పించారు. యాదవ సంఘం అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు నలిగేటి సతీష్ యాదవ్,కాటారం డివిజన్ ప్రధాన కార్యదర్శి బోయిని రాజయ్య యాదవ్, మండల గౌరవ అధ్యక్షుడు యాధండ్ల రామన్న యాదవ్, కోడారి, చిన మల్లయ్య యాదవ్, కత్తెర సాల యాదవ్,రాజవిరు యాదవ్, మొగిలి, రాజ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు శీను బాబు పరామర్శ

నవతెలంగాణ -మహాముత్తారం

మహా ముత్తారం మండలం లోని మీనాజీ పేట గ్రామని కి చెందిన బోయిని మల్లేష్ అనారోగ్యంతో బాదపడుతున్నాడు. బాధిత కుటుంబాన్ని బుధవారం శ్రీపాద ట్రస్ట్ చైర్మెన్ దుద్దిళ్ల శీనుబాబు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిమ్మగుడెం ఉప సర్పంచ్ జనగామ అజయ్ తండ్రి మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే బొప్పరం సమ్మయ్య మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మహాదేవపూర్ : అలాగే కాటారం మండలంలో పలువురు బాధిత కుటుంబాలను శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు పరామర్శించారు. కాటారం మండల కేంద్రంలోని చింతకని గ్రామంలో నిడిగొండ భగవతం మతిచెందగా, గ్రామంలో బౌతూ అమ్మక్క, మేకల నర్సయ్య మృతిచెందగా బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాటారం మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



మృతుడి కుటుంబానికి వెంకట్ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ -మహాముత్తారం

మహా ముత్తారం మండలం జీలపల్లి గ్రామానికి చెందిన ఆత్కూరి లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం ఐటీ, శాసనసభ వివరాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ వినుకొండ వెంకట్ రెడ్డి, డిసిసి జిల్లా కార్యదర్శి తుడి భాస్కర్ రెడ్డి కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సింగాపూర్ సర్పంచ్ లక్కీ రెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బౌతు రాజేందర్, వార్డు మెంబర్ తడండ్ల భాస్కర్, నాయకులు అంబాల మల్లేష్, సాంబ రాజ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ - ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దుల్లో కాల్పుల మోత..!

నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ - ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లో కాల్పులు కలకలం రేపాయి. చింతవాగు, ధర్మారం, పామెడు క్యాంపులపై మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు.

తెలంగాణ - ఛత్తీస్ గఢ్ సరిహద్దు బీజాపూర్ జిల్లా పామేడుధర్మారం మరో సిఆర్పి క్యాంప్ పై మావోయిస్టులు మూకుమ్మడిగా దాడి చేశారు. మంగళవారం రాత్రి మూడు క్యాంపులపై ఒకేసారి కాల్పు లకు మావోయిస్టులు తెగబడ్డారు. బుధవారం తెల్లవారు జాము వరకు జరిగిన కాల్పులను భద్రతా బలగాలు తిప్పికొట్టాయి. పామెడు పరిస్థితులపై ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నట్టు తెలిసింది.